వినాయక వ్రత విధానము

వరలక్ష్మి వ్రత విధానము

HINDU SEVA SAMITHI

EDUCATIONAL SOCIETY

HINDU SEVA SAMITHI
EDUCATIONAL SOCIETY

Reg. No.: 1433/2006

Plot No. 295, Flat No. 103, Srinilayam, HUDA Colony, Chandanagar, Hyderabad - 500 050

Mobile: 9985022236

SREE TUMBURA SANGEETAALAYAM

Part of Hindu Seva Samiti Educational Society (Regd. No. 1433 / 2006)

మన దేశం జరుపుకున్న 75 సంవత్సరాల స్వాతంత్ర్య సంబరాల ఆజాది కా అమృత మహోత్సవ సందర్భంగా 26-06-2022 నాడు
శ్రీ తుంబుర సంగీతాలయము - 75 మందితో వీణ, 75 మందితో గాత్రం, 75 మందితో కూచిపూడి నృత్యం నిర్వహించడం జరిగింది.
మా ఈ కార్యక్రమాన్ని గుర్తించి హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు ప్రశంశించడం మాకు ఎంతో గర్వకారణం.

హిందూ సేవా సమితి-ఎడ్యుకేషనల్ సొసైటీ

రిజిష్టర్డ్ - 1433/2006

"స్వధర్మేణైవ స్వరాష్ట్రం" అనే హృదయ స్పందనతో రూపుదిద్దుకున్న హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ హిందూ ధర్మ పరిరక్షణ కోసం అన్ని విధాల సేవలనందిస్తూ మునుముందుకు సాగుతోంది.

"ఒకవైపు మాధవసేవ... మరో వైపు మానవసేవ"

1. పురాతన, జీర్ణ దేవాలయాలను పునరుద్ధరించడం, నూతన ఆలయాలను నిర్మించడం.
2. గోశాలలను స్థాపించడం.
3. ఆధ్యాత్మిక పుస్తకాల ద్వారా హిందూ సంస్కృతిని, హైందవ ఆచార వ్యవహారాలను ప్రచారం చేయడం.
4. వేద పాఠశాలలను, ఆగమ పాఠశాలలను, ఆశ్రమాలను ఆర్థికంగా ఆదుకోవడం.
5. ఆంగ్ల మాధ్యమం ప్రాధాన్యాన్ని గుర్తిస్తూనే "సంస్కృతం, తెలుగు" భాషల వైశిష్ట్యాన్ని కాపాడుతూ, నేటి తరానికి ఈ భాషలను చేరువ చేయడం.
6. భారతీయ శాస్త్రీయ సంగీతాన్ని, కళలను ప్రోత్సహిస్తూ సంగీత పాఠశాలలు (శ్రీ తుంబుర సంగీతాలయాలు) స్థాపించడం.
7. పేద పిల్లల చదువుల కోసం ఆర్థిక సహాయం అందించడం.
8. పాఠశాలలలో రామాయణ, భారత ఇతిహాసాల గురించి తెలియజేయడం.
9. ప్రకృతి వైపరీత్యాల సమయంలో బాధితులకు అండగా నిలవటం.

మీరూ మాతో భాగస్వాములు కండి.

కార్యవర్గము

అధ్యక్షులు	–	శ్రీ దామోజీపురపు వేంకట రాధాకృష్ణ
ఉపాధ్యక్షులు	–	శ్రీ బొడ్డుపల్లి చంద్రశేఖర్
ప్రధాన కార్యదర్శి	–	శ్రీమతి నిర్మల
సహ కార్యదర్శి	–	శ్రీఉపద్రష్ట లక్ష్మణసూరి
కోశాధికారి	–	శ్రీమతి పోలవరపు నాగశిరోమణి
కార్యవర్గ సభ్యులు	–	శ్రీ నాగ నిరంజన్ కుమార్
		శ్రీమతి దుర్గామైత్రేయి

వినాయక వ్రతకల్పం

ప్రస్తావన

మనం చేసే పూజలలో తొలుత పూజలందుకునేది వినాయకుడు. అందుకే మన పర్వదినాలలో మొదటగా వచ్చేది సైతం వినాయక చవితి. 'శ్రీరస్తు... శుభమస్తు... అవిఘ్నమస్తు' అంటూ ఏ పనిని చేసినా మొదటిగా మనం ప్రార్థించేది ఈ గణాధిపతినే.

భాద్రపద శుద్ధ చతుర్థినాడు మనం చేసుకునే వినాయక 'వ్రతకల్పానికి ముందుగా కావలసింది మట్టితో చేసిన వినాయక ప్రతిమ. ఇది అప్పటికప్పుడు తడిమట్టితో చేసిందయితే శ్రేష్టం. ప్రతిమతో పాటు పాలవెల్లి ముఖ్యం. కొంతమంది కలశంకూడా పెడుతుంటారు. ఈ వ్రతానికి ముఖ్యంగా కావలసింది ఇరవై ఒక్క రకాల పత్రి. అలాగే ఇరవై ఒక్క ఉండ్రాళ్ళు నైవేద్యానికి ముఖ్యం.

పూజ కోసం మంచినీరు, రెండు పంచపాత్రలు, రెండు ఉద్ధరిణిలు కావాలి. లేదా రెండు గ్లాసులు, రెండు చెంచాలు కావాలి. అలాగే దీపారాధనకు రెండు కుందులు, వత్తులు, నెయ్యి (ఆవు నెయ్యి అయితే మంచిది), అగ్గిపెట్టె, దీపారాధన కోసం సాంబ్రాణి, అగరువత్తులు, కర్పూరం కావాలి. పూజా ద్రవ్యాలైన అక్షితలు, పసుపు, కుంకుమ, గంధం, పుష్పాలు, పంచామృతాలు కావాలి. కలశంపై పెట్టడానికి కొబ్బరికాయ, రవికలగుడ్డ కావాలి. వీటితో పాటు కొబ్బరికాయలు, అరటిపళ్ళు, తమలపాకులు, వక్కలు, మధ్యలో నైవేద్యానికి బెల్లపు ముక్కలు కావాలి.

పూజా సమయంలో ఆచమనం కోసం ఉపయోగించే పంచపాత్రను, ఉద్ధరిణిను, మంచినీటిని కేవలం ఆచమనానికే ఉపయోగించాలి తప్ప పూజకు ఉపయోగంచకూడదు.

శ్రీ మహా గణాధిపతయే నమః

వినాయక వ్రతకల్ప ప్రారంభ:

వినాయక ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే॥

శ్లో॥ అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదం తం భక్తానామ్ ఏకదంత ముపాస్మహే॥

పవిత్రము

అపవిత్ర: పవిత్రోవా సర్వావస్థాం గతోపివా య: స్మరేత్ పుండరీకాక్షం।
సబాహ్యాభ్యంతర శ్శుచి:॥ పుండరీకాక్ష పుండరీకాక్ష పుండరీకాక్షాయ నమ:॥
(పంచపాత్రలోని నీరు ఉద్ధరిణితో తీసుకొని అంగుష్ఠముతో శిరముపై చల్లుకొనవలయును)

ఆచమనం

ఓం కేశవాయ స్వాహా (తీర్థము పుచ్చుకొనవలెను)
ఓం నారాయణాయ స్వాహా (తీర్థము పుచ్చుకొనవలెను)
ఓం మాధవాయ స్వాహా (తీర్థము పుచ్చుకొనవలెను)
ఓం గోవిందాయ నమ: (ఎడమ అరచేతి ప్రక్షాళనము)
ఓం విష్ణవే నమ: (కుడి అరచేతి ప్రక్షాళనము)
ఓం మధుసూదనాయ నమ: (బ్రొటన వ్రేలితో ఎడమనుండి కుడికి పై పెదవి తడుపుట)
ఓం త్రివిక్రమాయ నమ: (బ్రొటన వ్రేలితో ఎడమనుండి కుడికి క్రింది పెదవి తడుపుట)
ఓం వామనాయ నమ: (శిరమున జలము చల్లుకొనవలెను)
ఓం శ్రీధరాయ నమ: (శిరమున జలము చల్లుకొనవలెను)
ఓం హృషీకేశాయ నమ: (ఎడమ అరచేతిపై జలము ప్రోక్షించవలెను)
ఓం పద్మనాభాయ నమ: (రెండు పాదములపై జలము (ప్రోక్షించవలెను)
ఓం దామోదరాయ నమ: (శిరముపై జలము పోక్షించవలెను)
ఓం సంకర్షణాయ నమ: (పదివ్రేళ్లు మడచి మొదళ్ళతో గడ్డం తాకవలెను)
ఓం వాసుదేవాయ నమ: (ఎడమ ముక్కును తాకవలెను)
ఓం ప్రద్యుమ్నాయ నమ: (కుడి ముక్కును తాకవలెను)
ఓం అనిరుద్ధాయ నమ: (ఎడమ కన్నును తాకవలెను)
ఓం పురుషోత్తమాయ నమ: (కుడి కన్నును తాకవలెను)
ఓం అధోక్షజాయ నమ: (ఎడమ చెవిని తాకవలెను)
ఓం నారసింహాయ నమ: (కుడి చెవిని బొటన, ఉంగరపు వ్రేళ్ళతో తాకవలెను)

ఓం అచ్యుతాయ నమ: (నాభిని బొటన, చిటికెన వ్రేళ్ళతో తాకవలెను)
ఓం జనార్ధనాయ నమ: (అరచేతిని హృదయానికి ఆనించవలెను)
ఓం ఉపేంద్రాయ నమ: (కరాగ్రముతో శిరమును తాకవలెను)
ఓం హరయే నమ: (ఎడమ భుజమును తాకవలెను)
ఓం శ్రీ కృష్ణాయ నమ: (కుడి భుజమును తాకవలెను)

దీపారాధన

దీపమునకు కుంకుమ, అక్షతలు పెట్టి నమస్కారము చేయవలయును.
దీపస్త్వం బ్రహ్మరూపోసి జ్యోతిషాం ప్రభు రవ్యయ: ।
సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చ దేహి మే ॥
హరి: ఓం, మహా గణాధిపతయే నమ:, శ్రీగురుభ్యోనమ: ।

భూతోచ్చాటనం

ఉత్తిష్ఠంతు భూత పిశాచా: ఏతే భూమి భారకా:
ఏతేషామవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే॥
(అక్షింతలు ఎడమ భుజం మీదనుండి వెనకకు వేసుకోవాలి)

ప్రాణాయామము

ఓం భూ: ఓం భువ: ఓగ్ం సువ: ఓం మహ:, ఓం జన: ఓం తప: ఓగుం సత్యం ఓం తత్, సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్, ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం...

సంకల్పం

మమ ఉపాత్త సమస్తదురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే శుభ ముహూర్తే శ్రీ మహా విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రాహ్మణ:, ద్వితీయ పరార్ధే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమ పాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరో: దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య... (శ్రీశైలానికి వ్రతం చేసేవారి ఊరు ఏ దిక్కులో ఉందో, ఆ దిక్కుని చెప్పాలి) ప్రదేశే, కృష్ణా గోదావరీ మధ్య ప్రదేశే స్వగృహే / వసతి గృహే (సొంత ఇల్లయితే స్వగృహే అని అద్దె ఇల్లయితే వసతి గృహే అని చెప్పాలి) సమస్త దేవతా, బ్రాహ్మణ, హరిహర గురుచరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన .... (సంవత్సరం పేరు చెప్పాలి) సంవత్సరే, దక్షిణాయనే, వర్షఋతౌ, భాద్రపదమాసే, శుక్లపక్షే చతుర్థ్యాం.... (వారం పేరు చెప్పాలి) వాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభకరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయం శుభతిథౌ, శ్రీమాన్ ..... గోత్ర: (గోత్రం పేరు చెప్పాలి) నామధేయ:... మత్ ధర్మపత్నీ సమేత: శ్రీమత: .....గోత్రస్య,

.....నామధేయస్య, అస్మాకం సహ కుటుంబానాం క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్యర్థం, ధర్మార్థ, కామమోక్ష చతుర్విద ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య ఫల ప్రాప్త్యర్థం శ్రీ వినాయక దేవతా ముద్దిశ్య, శ్రీ వినాయక దేవతా ప్రీత్యర్థం, వర్షే వర్షే ప్రయుక్త శ్రీ వరసిద్ధి వినాయక దేవతా పూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యాన మావాహనాది శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే. (నీటిని కుడి మధ్య వేలితో తాకాలి).

కలశారాధన

పూజకు మాత్రమే ఉపయోగించే ఒక గ్లాసును గానీ, పంచపాత్రను గానీ తీసుకుని అందులో నీరుపోసి, అక్షతలు, పువ్వులు, తమలపాకులు ఉంచాలి. బయట మూడు వైపులా గంధాన్ని రాసి, కుంకుమబొట్లు పెట్టాలి. ఈ విధంగా చేసి, దానిపై కుడిచేయిని ఉంచి కింది శ్లోకాన్ని పఠించాలి.

శ్లో॥ కలశస్య ముఖే విష్ణు: కంఠే రుద్రస్సమాశ్రితా:
మూలేతత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణ: స్థితా:
కుక్షౌతుసాగరస్సర్వే, సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేదో స్సామవేదో అధర్వణ:
అంగైశ్చ స్సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాः:

గంగేచ యమునేచైవ కృష్ణే గోదావరీ సరస్వతీ
నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధిం కురు
ఆయాంతు దేవ పూజార్థం మమ దురిత క్షయకారకా:॥

కలశోదకేన పూజాద్రవ్యాని సంప్రోక్ష్య॥ దేవం సంప్రోక్ష్య॥ ఆత్మానంచ సంప్రోక్ష్య॥ అంటూ శ్లోకాన్ని చదివి కలశంలోని నీటిని పుష్పాలతో ముంచి భగవంతుడి పైన, పూజా ద్రవ్యాలపైన, పూజ చేసేవారు తమ తలపైన చల్లుకోవాలి.

గమనిక : పూజా సమయంలో ఈ కలశంలోని నీటినే ఉపయోగించాలి. ఆచమనం చేసేందుకు ఉపయోగించే జలాన్ని పూజకు ఉపయోగించకూడదు. అలాగే కలశంలోని నీటిని ఆచమనానికి ఉపయోగించకూడదు.

పసుపు వినాయకుని పూజ

కలశ పూజ అనంతరం పసుపుతో గణపతిని చేసుకుని, మండపంలో తమలపాకు పైన ఉంచి, వ్రతం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా పసుపు గణపతిని పూజించాలి.

ఆదౌ నిర్విఘ్నేన వ్రత పరిసమాప్త్యర్థం గణపతి పూజాం కరిష్యే

ఓం గణానాంత్వా గణపతింగ్ హవామహే కవిం కవీనా ముపమశ్ర వస్తమమ్॥
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనఃశ్శృణ్వ న్నూ తిభిస్సీద సాదనం॥
(శ్రీ మహాగణాధిపతిం సాంగం సాయుధం సవాహనం సశక్తి పత్నీపుత్ర పరివార సమేతం)
అస్మిన్ బింబే శ్రీ మహాగణాధిపతి మావాహయామి।
స్థాపయామి పూజయామి॥

ప్రాణ ప్రతిష్ఠ

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనోధేహి భోగమ్।
జ్యోక్పశ్యేమసూర్య ముచ్చరంతమనుమతేమ్యాళయా నస్వస్తి॥
అమృతం వై ప్రాణా అమృతమాపః
ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే॥
శ్రీ మహా గణాధిపతయే నమః స్థిరోభవ । వరదోభవ। సుముఖోభవ।
ప్రసన్నోభవ। మమాభిముఖో భవ। స్థిరాసనం కురు।

ధ్యానం

వక్రతుండ మహాకాయ కోటిసూర్య సమప్రభ।
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా॥
శ్రీ మహాగణాధిపతయే నమః। ధ్యాయామి।
శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి। ఆసనం సమర్పయామి।
పాదయోః పాద్యం సమర్పయామి। హస్తయో అర్ఘ్యం సమర్పయామి॥
ముఖే ఆచమనీయం సమర్పయామి।

శ్రీ మహాగణాధిపతయే నమ: ఔపచారిక స్నానం సమర్పయామి।
శ్రీ మహాగణాధిపతయే నమ: స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।
శ్రీ మహాగణాధిపతయే నమ: వస్త్రయుగ్మం సమర్పయామి।
శ్రీ మహాగణాధిపతయే నమ: యజ్ఞోపవీతంసమర్పయామి।
శ్రీ మహాగణాధిపతయే నమ: దివ్యశ్రీ పరిమళ చందనం (గంధం) సమర్పయామి।
శ్రీ మహాగణాధిపతయే నమ: హరిద్రాచూర్ణ సహిత కుంకుమ విలేపనం (పసుపు, కుంకుమ) సమర్పయామి।
శ్రీ మహాగణాధిపతయే నమ: అక్షతై పూజయామి, పుష్పై పూజయామి।

ప్రార్థన

ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం
పాశాంకుశధరం దేవం ధ్యాయేత్సిద్ధి వినాయకమ్
ఉత్తమం గణనాథస్య వ్రతం సంపత్కరం శుభం
భక్తాభీష్టప్రదం తస్మాత్ ధ్యాయేత్ సిద్ధి విఘ్ననాయకం.

షోడశోపచార పూజ

అక్షింతలు / పూలు / గరికె తో పూజించవలెను.

ఓం సుముఖాయ నమః	ఓం ఏకదంతాయ నమః
ఓం కపిలాయ నమః	ఓం గజకర్ణికాయ నమః
ఓం లంబోదరాయ నమః	ఓం వికటాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః	ఓం గణాధిపాయ నమః
ఓం ధూమకేతవే నమః	ఓం వక్రతుండాయ నమః
ఓం గణాధ్యక్షాయ నమః	ఓం ఫాలచంద్రాయ నమః
ఓం గజాననాయ నమః	ఓం గౌరీ తనయాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః	ఓం హేరంబాయ నమః
ఓం స్కందపూర్వజాయ నమః	ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

నానావిధ పరిమళపత్ర పుష్పాణి సమర్పయామి. అంటూ స్వామిపై పుష్పాలు ఉంచాలి.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపం ఆఘ్రాపయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే స్వామినే నమః దీపం దర్శయామి

పండ్లు గాని, బెల్లం గాని నైవేద్యంగా ఉంచాలి

ఓం భూర్భువస్సువ: తత్సవితుర్వరేణ్యం, భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్. (నీరు నివేదన చుట్టూ చల్లుతూ) సత్యం త్వర్తేన పరిషించామి, అమృతమస్తు, అమృతో పస్తరణ మసి... ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణ్యే నమ: గుడ సహితఫల నివేదనం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (తమల పాకుతో నీటిని వదలాలి). **ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: తాంబూలం సమర్పయామి, తాంబూలానంతరం ఆచమనం సమర్పయామి.**

ఓం శ్రీ మహాగణాధిపతయే నమ: కర్పూర నీరాజనం సమర్పయామి కర్పూరం వెలిగించి నీరాజనం ఇవ్వాలి

నీరాజనానంతరం ఆచమనీయం సమర్పయామి!

మంత్రపుష్పం

సుముఖశ్చ ఏకదంతశ్చ కపిలో గజకర్ణిక:
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయక:
ధూమకేతు: గణాధ్యక్షో ఫాలచంద్రో గజానన:
వక్రతుండ: శూర్పకర్ణో హేరంబ: స్కన్ద పూర్వజ:
షోడశైతాని నామానియ: పఠేచ్ఛృణుయాదపి।
విద్యారంభే వివాహేచ ప్రవేశ నిర్గమేతథా।
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య సజాయతే।
ఇతి సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి (అక్షింతలు, పూలు స్వామి వారి పైన ఉంచాలి).
శ్రీ మహాగణాధిపతయే నమ:
ఆత్మప్రదక్షణ సమస్కారాన్ సమర్పయామి
పున: పూజాం కరిష్యే। ఛత్ర మాచ్ఛాదయామి।
చామరం వీజయామి। నృత్యం దర్శయామి।
గీతం శ్రావయామి । ఆందోళికా నారోహయామి।
అశ్వా నారోహయామి । గజానారోహయామి।
సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యోపచార, శక్త్యోపచార, మంత్రోపచార, తంత్రోపచార పూజాం సమర్పయామి।

శ్లో॥ యస్యస్మృత్యాచనా మోక్ష్యా । తప: పూజాక్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతిసద్యో వన్దే గణాధిపం।
మంత్రహీనం క్రియాహీనం । భక్తి హీనం గణాధిప।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తు తే॥
అనయా ధ్యానా వాహనాది షోడశోపచార పూజయా।
భగవాన్ సర్వాత్మక: శ్రీ మహాగణాధిపతి సుప్రీత సుప్రసన్నో

వరదోభూత్వా, ఉత్తరే శుభకర్మణ్య విఘ్నమస్తితి భవన్తో బ్రువంతు।
ఉత్తరే శుభకర్మణ్య అవిఘ్నమస్తు।
మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి।।

వినాయకునికి నమస్కరించి పూజ చేసిన అక్షతలు తల మీద వేసుకోవాలి.

శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ప్రవేశయామి।
శోభనార్థం పునరాగమనాయచ ।।
శ్లో।। వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ।
నిర్విఘ్నం కురుమే దేవా సర్వ కార్యేషు సర్వదా।।

మట్టి వినాయకుని పూజ

ప్రాణ ప్రతిష్ఠ

ఓం అసునీతే పునరస్మాసు చక్షు: పున: ప్రాణమిహనోధేహి భోగమ్।
జ్యోక్పశ్యేమసూర్య ముచ్చరంతమనుమతేమ్మాళయా నస్వస్తి।।
అమృతం వై ప్రాణా అమృతమాప:
ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే।।
శ్రీ మహా గణాధిపతయే నమ: స్థిరోభవ । వరదోభవ। సుముఖోభవ।
ప్రసన్నోభవ। మమాభిముఖో భవ। స్థిరాసనం కురు।

ధ్యానం

ధ్యాయేత్ గజాననం దేవం తప్తకాంచన సన్నిభం,
చతుర్భుజం, మహాకాయం సర్వాభరణ భూషితం।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః ధ్యాయామి

ఆవాహనం

అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర
అనాథ నాథ! సర్వజ్ఞ గౌరీ గర్భ సముద్భవ।।
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః ఆవాహయామి

స్వాగతాది దర్శనం

స్వాగతంతే దదామీశ తప్తకాంచన సన్నిభం
చతుర్భుజ! మహాకాయ సర్వాభరణ భూషిత: ॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః స్వాగత నమస్కారాన్ సమర్పయామి.

ఆసనం

విచిత్ర రత్నఖచితం దివ్యా భరణ సంయుతం
స్వర్ణ సింహాసనం దేవం గృహాణ సురపూజిత ॥
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః ఆసనం సమర్పయామి.

పాద్యం

గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక
భక్త్యా పాద్యం మయాదత్తం గృహాణ ద్విర దానన ॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం

గౌరీపుత్ర నమస్తేస్తు శంకర ప్రియనందన,
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధం పుష్పాక్షతైర్యుతం ॥
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః అర్ఘ్యం సమర్పయామి

ఆచమనం

అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత
గృహాణాచమనం దేవ, తుభ్యం దత్తం మయాప్రభో ॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః ఆచమనం సమర్పయామి

మధుపర్కం

దధీక్షీర సమాయుక్తం మధ్వాజ్యేన సమన్వితం
మధుపర్కం గృహాణేదం గజవక్త్ర నమోస్తుతే॥
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః మధుపర్కం సమర్పయామి

పంచామృత స్నానం

పయోదధి ఘృతోపేతం, శర్కరా మధు సంయుతం
పంచామృత స్నానమిదం గృహ్యతా గణనాయక
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః పంచామృత స్నానం సమర్పయామి.

శుద్ధోదక స్నానం

గంగాది సర్వతీర్థేభ్య ఆహృతై రమలై ర్జలై:
స్నానం కురుష్వ భగవన్ ఉమాపుత్ర! నమోస్తుతే
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.

వస్త్రం

శుభవస్త్ర యుగ్మం దేవం దివ్యకాంచన సన్నిభం
శుభప్రద గృహాణత్వం లంబోదర! హరాత్మజ ।॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః వస్త్ర యుగ్మం సమర్పయామి.

యజ్ఞోపవీతం

రాజతం బ్రహ్మ సూత్రం చ కాంచనం చోత్తరీయకం
గృహాణ సర్వధర్మజ్ఞ భక్తానామిష్టదాయక ॥
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి

గంధం

చందనాగరు కర్పూర కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం సురశ్రేష్టం ప్రీత్యర్థం ప్రతి గృహ్యతాం ॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః గంధాన్ సమర్పయామి.

భూషణం

నానావిధాని దివ్యాని నానారత్నో జ్వలానిచ
భూషణాని గృహాణేశ పార్వతీ ప్రియ నందన॥
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః ఆభరణాని సమర్పయామి

అక్షతలు

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాస్తండులాన్‌శుభాన్
గృహాణ పరమానంద ఈశపుత్ర నమోస్తుతే।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమః అక్షతాన్ సమర్పయామి

పుష్పాణి

సుగంధాని చ సుపుష్పాణి జాజీకుంద ముఖాని చ
ఏక వింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే।।
శ్రీ జయసిద్ధి వినాయక స్వామినే నమః పుష్పాణి పూజయామి

అథాంగ పూజ

ఓం గణేశాయ నమ: పాదౌ పూజయామి
ఓం ఏకదంతాయ నమ: గుల్ఫౌ పూజయామి
ఓం విఘ్నహంత్రే నమ: జానుని పూజయామి
ఓం విఘ్నరాజాయ నమ: జంఘే పూజయామి
ఓం అఖువాహనాయ నమ: ఊరుం పూజయామి
ఓం పాశహస్తాయ నమ: హస్తౌ పూజయామి
ఓం హేరంబాయ నమ: కటిం పూజయామి
ఓం లంబోదరాయ నమ: ఉదరం పూజయామి
ఓం గణనాథాయ నమ: నాభిం పూజయామి
ఓం గణనాయకాయ నమ: హృదయం పూజయామి
ఓం స్థూల కంఠాయ నమ: కంఠం పూజయామి
ఓం స్కందాగ్రజాయ నమ: స్కందౌ పూజయామి
ఓం గజవక్త్రాయ నమ: వక్త్రం పూజయామి
ఓం వటవే నమ: నేత్రం పూజయామి
ఓం శూర్ప కర్ణాయ నమ: కర్ణౌ పూజయామి
ఓం ఫాల చంద్రాయ నమ: లలాటం పూజయామి
ఓం సర్వేశ్వరాయ నమ: శిర:పూజయామి
ఓం విఘ్నరాజాయ నమ: సర్వాణ్యంగాని పూజయామి

ఏకవింశతి పత్రపూజ

సుముఖాయ నమ: మాచీ పత్రం పూజయామి (మాచీ పత్రం)
గణాధిపాయ నమ: బృహతీ పత్రం పూజయామి (నల్ల మునగాకు)
ఉమాపుత్రాయ నమ: బిల్వపత్రం పూజయామి (మారేడు)
గజాననాయ నమ: దూర్వాయుగ్మం పూజయామి (గరికె)
హరసూనవే నమ: దత్తూర పత్రం పూజయామి (ఉమ్మెత్త)
లంబోదరాయ నమ: బదరీ పత్రం పూజయామి (రేగి ఆకు)
గుహాగ్రజాయ నమ: అపామార్గం పత్రం పూజయామి (ఉత్తరేణి)
గజ కర్ణాయ నమ: తులసీ పత్రం పూజయామి (తులసీ దళం)
ఏక దంతాయ నమ: చూత పత్రం పూజయామి (మామిడి)
వికటాయ నమ: కరవీర పత్రం పూజయామి (గన్నేరు)
భిన్నదంతాయ నమ: విష్ణుక్రాంత పత్రం పూజయామి (విష్ణుక్రాంత)
వటవే నమ: దాడిమీ పత్రం పూజయామి (దానిమ్మ)
సర్వేశ్వరాయ నమ: దేవదారు పత్రం పూజయామి (దేవదారు)
ఫాలచంద్రాయ నమ: మరువక పత్రం పూజయామి (మరువం)
హేరంబాయ నమ: సింధువార పత్రం పూజయామి (వావిలి ఆకు)
శూర్పకర్ణాయ నమ: జాజీ పత్రం పూజయామి(జాజి ఆకు)
సురాధ్యక్షాయ నమ: గండకీ పత్రం పూజయామి (గండకి ఆకు)
ఇభవక్త్రాయ నమ: శమీ పత్రం పూజయామి (జమ్మి ఆకు)
వినాయకాయ నమ: అశ్వత్థ పత్రం పూజయామి (రావి ఆకు)
సురసేవితాయ నమ: అర్జున పత్రం పూజయామి (మద్ది ఆకు)
కపిలాయ నమ: అర్కపత్రం పూజయామి (జిల్లేడు)
ఓం గణేశ్వరాయ నమ: ఏక వింశతి పత్రాణి పూజయామి

ప్రార్థన

తొండము నేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీ తనయ । ఓయీ గణాధిపా । నీకు మ్రొక్కెదన్

అష్టోత్తర శతనామ పూజ

ఒక్కో నామం చదువుతూపుష్పాలతో పూజ చేయాలి.

ఓం గజాననాయ నమ:
ఓం గణాధ్యక్షాయ నమ:
ఓం విఘ్నరాజాయ నమ:
ఓం వినాయకాయ నమ:
ఓం ద్వైమాతురాయ నమ:
ఓం ద్విముఖాయ నమ:
ఓం ప్రముఖాయ నమ:
ఓం సుముఖాయ నమ:
ఓం కృత్తినే నమ:
ఓం సుప్రదీపాయ నమ: 10
ఓం సుఖనిధయే నమ:
ఓం సురాధ్యక్షాయ నమ:
ఓం సురారిఘ్నాయ నమ:
ఓం మహాగణపతయే నమ:
ఓం మాన్యాయ నమ:
ఓం మహా కాలాయ నమ:
ఓం మహాబలాయ నమ:
ఓం హేరంబాయ నమ:
ఓం లంబజఠరాయ నమ:
ఓం హ్రస్వగ్రీవాయ నమ: 20
ఓం మహోదరాయ నమ:
ఓం మదోత్కటాయ నమ:
ఓం మహావీరాయ నమ:
ఓం మంత్రిణే నమ:
ఓం మంగళ స్వరూపాయ నమ:
ఓం ప్రమథాయ నమ:
ఓం ప్రథమాయ నమ:
ఓం ప్రాజ్ఞాయ నమ:
ఓం విఘ్నకర్త్రే నమ:
ఓం విఘ్నహన్త్రే నమ: 30
ఓం విశ్వనేత్రే నమ:
ఓం విరాట్పతయే నమ:
ఓం శ్రీపతయే నమ:
ఓం వాక్పతయే నమ:
ఓం శృంగారిణే నమ:
ఓం ఆశ్రితవత్సలాయ నమ:
ఓం శివప్రియాయ నమ:
ఓం శీఘ్రకారిణే నమ:
ఓం శాశ్వతాయ నమ:
ఓం బలాయ నమ: 40
ఓం బలోతీతాయ నమ:
ఓం భవాత్మజాయ నమ:
ఓం పురాణపురుషాయ నమ:
ఓం పూష్ణే నమ:
ఓం పుష్కరో క్షిప్త హరణాయ నమ:
ఓం అగ్రగణ్యాయ నమ:
ఓం అగ్రపూజ్యాయ నమ:
ఓం అగ్రగామినే నమ:
ఓం మంత్రకృతే నమ:
ఓం చామీకరప్రభాయ నమ: 50
ఓం సర్వాయ నమ:
ఓం సర్వోపాన్యాయ నమ:

ఓం సర్వకర్త్రే నమ:
ఓం సర్వనేత్రే నమ:
ఓం సర్వసిద్ధిప్రదాయకాయ నమ:
ఓం సర్వసిద్ధయే నమ:
ఓం పంచ హస్తాయ నమ:
ఓం పార్వతీనందనాయ నమ:
ఓం ప్రభవే నమ:
ఓం కుమారగురవే నమ: 60
ఓం అక్షోభ్యాయ నమ:
ఓం కుంజరాసుర భంజనాయ నమ:
ఓం ప్రమోదోత్తాన నయనాయ నమ:
ఓం మోదకప్రియాయ నమ:
ఓం కాంతిమతే నమ:
ఓం ధృతిమతే నమ:
ఓం కామినే నమ:
ఓం కపిత్థపనస ప్రియాయ నమ:
ఓం బ్రహ్మచారిణే నమ:
ఓం బ్రహ్మరూపిణే నమ: 70
ఓం బ్రహ్మవిద్యాది దానభువే నమ:
ఓం జిష్ణవే నమ:
ఓం విష్ణుప్రియాయ నమ:
ఓం భక్తజీవితాయ నమ:
ఓం జితమన్మథాయ నమ:
ఓం ఐశ్వర్యకారకాయ నమ:
ఓం జ్యాయసే నమ:
ఓం యక్షకిన్నెర సేవితాయ నమ:
ఓం గంగాసుతాయ నమ:
ఓం గణాధీశాయ నమ: 80
ఓం గంభీరనినదాయ నమ:
ఓం వటవే నమ:
ఓం అభీష్టవరదాయ నమ:
ఓం జ్యోతిషే నమ:
ఓం భక్తనిధయే నమ:
ఓం భావగమ్యాయ నమ:
ఓం మంగళప్రదాయ నమ:
ఓం అవ్యక్తాయ నమ:
ఓం అప్రాకృతపరాక్రమాయ నమ:
ఓం సత్యధర్మిణే నమ: 90
ఓం సఖయే నమ:
ఓం సరసాంబునిధయే నమ:
ఓం మహేశాయ నమ:
ఓం దివ్యాంగాయ నమ:
ఓం మణికింకిణిమేఖలాయ నమ:
ఓం సమస్తదేవతామూర్తయే నమ:
ఓం సహిష్ణవే నమ:
ఓం సతతోత్థితాయ నమ:
ఓం విఘాతకారిణే నమ:
ఓం విశ్వతేజో నమ: 100
ఓం విశ్వరక్షాకృతయే నమ:
ఓం కళ్యాణగురవే నమ:
ఓం ఉన్మత్తవేషాయ నమ:
ఓం అపరాజితే నమ:
ఓం సమస్తజగదాధారాయ నమ:
ఓం సర్వైశ్వర్యప్రదాయకాయ నమ:
ఓం అక్రాంత చిద చిత్త ప్రభవే నమ:
ఓం విఘ్నేశ్వరాయ నమ: 108

శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ:
అష్టోత్తర శతనామ పూజాం
సమర్పయామి

ధూపం

శ్లో।। దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం
ఉమాసుతం నమస్తుభ్యం గృహాణ వరదోభవ।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: ధూప మాఘ్రాపయామి

దీపం

శ్లో।। సాజ్యంత్రివర్తిసంయుక్తం వహ్నినా ద్యోతితం మయా
గృహాణ మంగళం దీపం ఈశపుత్ర నమోస్తుతే ।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: దీపం దర్శయామి

నైవేద్యం

శ్లో।। సుగన్దాన్ సుకృతాంశ్చైవ మోదకాన్ ఘృతపాచితాన్
నైవేద్యం గృహ్యతాం దేవ చణముద్గై: ప్రకల్పితాన్
భక్ష్యం భోజ్యంచ లేహ్యంచ చోష్యం పానీయమేవచ
ఇదం గృహాణ నైవేద్యం మయాదత్తం వినాయక।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: నైవేద్యం సమర్పయామి

స్వర్ణపుష్పం

శ్లో।। సచ్చిదానంద విఘ్నేశ పుష్కలాని ధనానిచ
భూమ్యాం స్థితాని భగవన్ స్వీకురుష్వ వినాయక ।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: స్వర్ణపుష్పం సమర్పయామి

తాంబూలం

శ్లో।। పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: తాంబూలం సమర్పయామి

నీరాజనం

శ్లో।। ఘృతవర్తి సహస్రైశ్చ కర్పూరశకలై స్తథా
నీరాజనం మయాదత్తం గృహాణ వరదో భవ ।।
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: నీరాజనం సమర్పయామి

దుర్వాయుగ్మ పూజ

ఓం గణాధిపాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం ఉమాపుత్రాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం ఆఖువాహనాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం వినాయకాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం ఈశపుత్రాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం వరసిద్ధిప్రదాయకాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం ఏకదంతాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం ఇభవక్త్రాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం మూషికవాహనాయ నమ:	దుర్వాయుగ్మం పూజయామి
ఓం కుమారగురవే నమ:	దుర్వాయుగ్మం పూజయామి

దండకము

శ్రీ పార్వతీపుత్ర, లోకత్రయాస్తోత్ర, సత్పుణ్యచారిత్ర, భద్రేభవక్రా మహాకాయ, కాత్యాయనీనాథసంజాతస్వామీ, శివా సిద్ధివిఘ్నేశ, నీ పాదపద్మంబులన్, నీదు కంఠంబు, నీ బొజ్జ, నీమోము, నీ మౌళి బాలేందు ఖండంబు, నీ నాల్గు హస్తంబులు, నీ కరాళంబు, నీ పెద్ద వక్త్రంబు దంతంబు, నీ పాద హస్తంబు, లంబోదరంబు, సదామూషకాశ్వంబు, నీ మందహాసంబు, నీ చిన్ని తొండంబు, నీ గుజ్జురూపంబు, నీ శూర్పకర్ణంబు, నీ నాగయజ్ఞోపవీతంబు, నీ భవ్య రూపంబు, దర్శించి హర్షించి సంప్రీత మ్రొక్కంగ శ్రీ గంధము కుంకుమం అక్షతల్జాజ్రులున్, చంపకంబుల్, తగన్ మల్లెల, మొల్లలు, మంచి చేమంతులు, తెల్ల గన్నేరులన్, మంకెనల్, పొన్నల, పువ్వుల, మంచి దూర్వంబులన్‌తెచ్చి శాస్త్రోక్తరీతిన్ సమర్పించి సాష్టాంగముంచేసి విఘ్నేశ్వరా నీకు టెంకాయ, పొన్నంటిపండ్లున్, మఱిన్మంచివౌ నిక్షుఖండంబులున్, రేగుబండ్లు, అప్పడాల్, వడల్, నేయిబూరెల్, మరిన్ గోధుమ అప్పంబుల్, వడల్, పునుగులున్, బూరెలున్, గారెలున్, చొక్కమౌ చల్మిడిన్, బెల్లమున్, తేనేయున్, జున్ను బాలాజ్యము న్నానుబియ్యంబు నామ్రంబు బిల్వంబు మేల్ బంగరున్ పళ్ళెమందుంచి నైవేద్యముం బంచ నీరాజనంబున్ నమస్కారముల్ చేసి విఘ్నేశ్వరా నిన్ను పూజింపకే అన్య దైవంబులం బ్రార్థనల్చేయుటల్ కాంచనం బొల్లకే యినుదాగోరు చందంబుగాదే

మహాదేవ ఓ భక్త మందార, ఓ సుందరాకార, ఓ భాగ్య గంభీర, ఓ దేవ చూడామణీ, లోకరక్షామణి, బంధు చింతామణీ, స్వామి నిన్నెంచ నేనెంత నీదాసదాసాది దాసుండ శ్రీ దొంత రాజ్యాయుండ రామాభిదాసుడ నన్నిపుడు చేపట్టి సుశ్రేయునింజేసి శ్రీమంతుగనూ చూచి హృత్పద్మ సింహాసనారూఢతనిల్పి కాపాడుటేకాదు నిన్‌కొల్చి ప్రార్థించు భక్తాళికిన్ కొంగు బంగారమై, కంటికిన్ రెప్పవై, బుద్ధియు విద్యయు పాడియు పుత్రపౌత్రాభి వృద్ధిన్ దగన్ కలుగగా చేసి పోషించు మంటి కృపన్ గావుమంటిన్ మహాత్మా యివే వందనంబుల్ శ్రీ గణేశా నమస్తే నమస్తే నమస్తే నమ:॥

మంత్రపుష్పం

శ్లో॥ గణాధిప నమస్తేస్తు ఉమాపుత్ర గజానన
వినాయకే ఈశతనయ సర్వసిద్ధి ప్రదాయక।
ఏకదంతైకవదన తథా మూషికవాహన
కుమారగురవే తుభ్యం సమర్పయామి సుమాంజలిం॥
మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణం

శ్లో॥ ప్రదక్షిణం కరిష్యామి సతతం మోదకప్రియ
నమస్తే విఘ్న రాజాయ నమస్తే విఘ్ననాశన॥

శ్లో॥ ప్రమధగణ దేవేశ ప్రసిద్ధే గణనాయక,
ప్రదక్షిణం కరోమిత్వా మీశపుత్ర నమోస్తుతే ॥

శ్లో॥ యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ
తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

పునరర్ఘ్యం

శ్లో॥ అర్ఘ్యం గృహాణ హేరంబ సర్వభద్రప్రదాయక
గంధపుష్పాక్షతై ర్యుక్తం పాత్రస్థం పాపనాశన ॥
పునరర్ఘ్యం సమర్పయామి.

ప్రార్థన

శ్లో॥ నమస్తుభ్యం గణేశాయ నమస్తే విఘ్ననాశన,
ఈప్సితం మే వరందేహి పరత్ర చ పరాంగతిం।
వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥

వాయనదానం

మం॥ గణేశ ప్రతిగృహ్ణాతు గణేశో వై దదాతి చ
గణేశ స్తారకోభాభ్యాం గణేశాయనమోనమ:॥

ప్రతిమా మంత్రం

శ్లో॥ వినాయకస్య ప్రతిమాం వస్త్రయుగ్మ సమన్వితాం
తుభ్యం దాస్యామి విప్రేన్ద్ర యథోక్తఫలో భవ॥
ప్రతిమాదానం కరిష్యామి

ఆత్మప్రదక్షిణ

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ, తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణం పదే పదే. పాపోహం పాప కర్మాహం పాపాత్మా పాపసంభవ: త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల. అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ తస్మాత్ కారుణ్యభావేన రక్ష రక్ష వినాయక శ్రీవరసిద్ధి వినాయకాయ నమ: ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

రాజోపచారాలు

ఛత్రం ధారయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, దర్పణం దర్శయామి, ఆందోళికం నారోహయామి, అశ్వా నారోహయామి, గజా నారోహయామి, రథా నారోహయామి.
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ: సమస్త రాజోపచార, భక్తోపచార, శక్త్యోపచార, మంత్రోపచార పూజాం సమర్పయామి.
యస్మస్మృత్యాచనామోక్త్యా తప: పూజాక్రియాదిషు, న్యూనం సంపూర్ణతాంయాతి సద్యోవందే వినాయకం. మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం వినాయక యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే.
అనాయాధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ, భగవాన్ సర్మాత్మక:, శ్రీ వరసిద్ధి వినాయక దేవతా సుప్రీత సుప్రస్సన్నోవరదో భవతు.

చాటు పద్యం

తలచితినే గణనాథుని – తలచితినే విఘ్నపతిని తలచినపనిగా
తలచితినే హేరంబుని – తలచితి నా విఘ్నములను తొలగించుటకున్
అటుకులు కొబ్బరి పలుకులు – చిటిబెల్లం నానుబ్రాలు చెరుకురసంబున్
నిటలాక్షున్ అగ్ర సుతునకు – పటుతారముగా విందుచేసి ప్రార్థింతు మదిన్

అపరాధ క్షమార్పణ

అపరాధ సహస్రాణి క్రియంతే–అహర్నిశం మయా దాసోయమితి మాంమత్వా క్షమస్వ వినాయక,
ఆవాహనం నజానామి నజానామి విసర్జనం,
పూజా విధిం నజానామి క్షమస్వ వినాయక.
సర్వాపరాధాన్ క్షమ శ్రీ వరసిద్ధి వినాయకా దేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి.
(పూజచేసిన పూవులు, అక్షతలు శిరస్సున ధరించాలి).
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ప్రసాదేన సర్వ కార్యేషు సర్వదా దిగ్విజయమస్తు.

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుధ్యాత్మనా వా ప్రకృతే: స్వభావాత్.
కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి...
సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు అని పళ్ళెంలో అక్షతలు, నీళ్ళు వదిలి పెట్టవలెను.

(పూజా విధానం సంపూర్ణం)

వినాయక వ్రతకథ

కథ చదువుతున్నంతసేపు అక్షతలు చేతిలో పట్టుకుని వినాయక ప్రతిమపై ధ్యాస నిలిపి కథను ఆలకించాలి.

భగవంతుని సృష్టిలో శ్రేష్ఠమైన మన భారతదేశంలో ఉత్తర భారత దేశంలోని ఆర్యావర్తం అనే పుణ్యభూమి ఆధ్యాత్మిక సంపన్నం. ఆ పుణ్యభూమిలోని నైమిశారణ్యం జాజులు, విరజాజులు, మల్లికలు, మందారాలు మొదలైన పుష్ప జాతులతోను, అశోక, అశ్వత్థ మొదలైన వృక్ష సముదాయంతోను, కోకిలలు, నెమలులు మొదలైన పక్షులతోను, నిర్మల సరోవరాల తోను, యోగ నిష్ఠాగరిష్ఠులైన మునివరుల దివ్యాశ్రమాలతోను బహు ప్రసిద్ధి చెందింది. అటువంటి నైమిశారణ్యంలో ధర్మశాస్త్ర పురాణేతిహాసాలను చెప్పే సూత మహాముని అక్కడి శౌనకుడు మొదలైన మునులకు సకల శాస్త్రాలు బోధిస్తుండేవాడు. సూత మహాముని ఆ ముని పుంగవులకు విఘ్నేశ్వరుని జన్మవృత్తాంతం, చంద్రదర్శన దోషకారణం, దాని నివారణం గురించి చిన్న చిన్న కథల రూపంలో ఇలా చెప్పసాగాడు.

గజాసుర సంహారం

పూర్వం గజాసురుడు అనే పేరుగల ఏనుగురూపంలో ఉండే గొప్ప శివ భక్తుడైన రాక్షసరాజు ఉండేవాడు. అతను పరమేశ్వరుని గురించి కఠోర తపస్సు చేసి, శివుడ్ని ప్రత్యక్షం చేసుకున్నాడు. అప్పుడు శివుడు ఆ రాక్షసరాజుని వరం కోరుకోమంటే గజాసురుడు ఆనందంతో పరమేశ్వరుణ్ని స్తుతించి, అత్యాశతో "స్వామి! తమరు నా ఉదరంలోనే ఎప్పుడూ ఉండాలి" అని వరం కోరుకున్నాడు. వెంటనే భక్త సులభుడైన పరమేశ్వరుడు గజాసురుడి కడుపులోకి ప్రవేశించి, అక్కడనే ఉండిపోయాడు. శివుడు లేని ముల్లోకాలు అల్లకల్లోలం అయిపోయాయి. ప్రమధ గణాలు వెతికి వెతికి అలసిపోయాయి. అప్పుడు పార్వతీ దేవి తన దివ్యదృష్టితో పరమేశ్వరుడు గజాసురుడి ఉదరంలో ఉన్నట్లు తెలుసుకుంది. తన పతి తనకి దక్కాలంటే ఒక్క శ్రీమహావిష్ణువు వల్లే సాధ్యమౌతుందని గ్రహించిన పార్వతీదేవి

విష్ణుమూర్తిని "మహాత్మా! ఇంతకు పూర్వం మీరే నా భర్తని భస్మాసురుని బారినుండి కాపాడారు. ఇప్పుడు కూడా గజాసురుడి బారినుండి నా పతిని కాపాడండి" అని ప్రార్థించింది. పార్వతీదేవికి శ్రీహరి అభయమిచ్చి, బ్రహ్మ మొదలైన దేవతలను అందరినీ పిలిపించి, సమాలోచన చేసి, గజాసురుని సంహరించాలంటే గంగిరెద్దుల మేళమే సరైందని నిశ్చయించుకుని, నందిని గంగిరెద్దుగా అలంకరించి, బ్రహ్మ మొదలైన దేవతలందరికీ ఒక్కొక్క వాద్యం ఇచ్చి, తాను కూడా చిరుగంటల సన్నాయిని ధరించి గజాసురుడు రాజ్యమేలే ప్రాంతాన్ని చేరుకున్నాడు. అక్కడ శ్రీహరి నంది, దేవతలతో కలిసి నృత్య గానాలతో ప్రదర్శనలిస్తున్న విషయాన్ని తెలుసుకున్న గజాసురుడు వారిని పిలిపించి తన ఎదుట ప్రదర్శనలు ఇవ్వవలసిందిగా ఆజ్ఞాపిస్తాడు. తనముందు అత్యంత అద్భుతంగా నృత్య గానాలతో సాగిన విష్ణు విలాసాన్ని చూసి ఆనందించి, అది శ్రీహరి, నంది, దేవతలు కలసి ఆడిన జగన్నాటకం అని తెలియని గజాసురుడు వారిని ఏమి కావాలో కోరుకోండని, తాను ఆడిన మాట తప్పను అని అనటంతో శ్రీహరి "పరమేశ్వరుని వాహనమైన నంది శివుని కనుగొనటానికి వచ్చింది, కాబట్టి శివున్ని వదిలిపెట్టండి" అని కోరుకుంటాడు. అప్పుడు శ్రీహరి తనను సంహరించటానికే వచ్చాడని నిశ్చయించుకుని, ఆ గజాసురుడు "నా శిరస్సు త్రిలోక పూజ్యం చేసి, నా చర్మాన్ని ధరించండి" అని శివుని ప్రార్థిస్తాడు. విష్ణుమూర్తికి ఆ రాక్షసరాజు శివుని వదిలి పెడతానని తన అంగీకారం తెలపడంతో, శ్రీహరి నందిని ప్రేరేపించగా, ఆ నంది తన కొమ్ములతో గజాసురుని సంహరిస్తుంది. పరమేశ్వరుడు గజాసురుడి ఉదరం నుండి బయటికి రాగా "దుష్టార్తులకు ఇటువంటి వరాలు ఈయకూడదు" అని శ్రీహరి పరమేశ్వరునికి హితబోధ చేస్తాడు. అంతట శ్రీహరి వైకుంఠానికి, బ్రహ్మ మరియు దేవతలు తమ తమ నివాసాలకు, శివుడు కైలాసానికి బయలుదేరతారు.

గజానన వృత్తాంతం

తన పతి, పరమేశ్వరుడు కైలాసానికి బయలుదేరాడని తెలిసిన పార్వతీదేవి పరమానందముతో అభ్యంగన స్నానానికి తయారవుతూ – నలుగు పిండిని ఒక బాలునిగా చేసి, ఆ బాలునికి ప్రాణం పోసి, ఒక చిన్న గదను ఆయుధంగా ఇచ్చి సింహద్వారం దగ్గర కాపుంచింది.

స్నానం ముగించుకొని, సర్వాభరణాలను ధరించి, భర్త కోసం నిరీక్షించసాగింది. అంతలో శివుడు నందిని అధిరోహించి లోపలికి పోబోతుండగా సింహద్వారం దగ్గరున్న బాలుడు శివుని అడ్డగిస్తాడు. దానికి కోపగించిన పరమేశ్వరుడు ఆవేశంగా తన త్రిశూలంతో ఆ బాలుని శిరచ్ఛేదం చేస్తాడు. ఈ విషయం తెలీని పార్వతీదేవి పరమేశ్వరునికి ఎదురువెళ్ళి పాదపూజ చేసి పరమానందంతో సంభాషించుకునే సమయంలో పార్వతీదేవి సింహద్వారం దగ్గర కాపుంచిన బాలుని గురించి ప్రస్తావిస్తుంది. పరమేశ్వరుడు తాను చేసిన తప్పిదాన్ని గ్రహించి, పశ్చాత్తాపంతో, తాను తెచ్చిన గజాసురుని శిరస్సుని ఆ బాలునికి అతికించి, ప్రాణం పోసి "గజాననుడు" అని నామకరణం చేస్తాడు. అప్పటినుండి గజాననుడ్ని తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరులు ఎంతో ప్రేమతో అల్లారు ముద్దుగా పెంచుకుంటూ ఉంటారు. అనింద్యుడు అనే ఎలుకను గజాననుడు తన వాహనంగా చేసుకుని, తన తల్లి దండ్రులైన ఉమామహేశ్వరుల్ని ఎంతో భక్తి ప్రపత్తులతో సేవిస్తూ ఉండగా కొంత కాలానికి పార్వతీ పరమేశ్వరులకి కుమారస్వామి జన్మిస్తాడు. మహాబలవంతుడైన కుమారస్వామి దేవతలకందరికీ సేనానాయకుడిగా ఉంటూ నెమలిని తన వాహనంగా చేసుకుంటాడు.

విఘ్నేశ్వరాధిపత్యం

ఒకరోజు ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరుల్ని సకల దిక్పాలకులు, దేవతలు, మునులు, మానవులు తమకు విఘ్నాలకు ఒక అధిపతిని నియమించమని ప్రార్థించగా, గజాననుడు తానుపెద్దవాడిని కాబట్టి తనకే ఆ ఆధిపత్యం కావాలని కోరుకుంటే, కుమారస్వామి గజాననుడు మరుగుజ్జు, అసమర్థుడు అంటూ తనకే ఆధిపత్యం కావాలని పట్టుబడతాడు. తనయుల బుద్ధిబలాన్ని, సమర్థతని పరీక్షించేలా పరమేశ్వరుడు,"ముల్లోకాలలోని పుణ్య నదులలో ఎవరైతే ముందుగా స్నానమాచరించి వస్తారో వారికే ఆధిపత్యం ఇస్తాను" అని అనటంతో కుమారస్వామి సంతోషంగా నెమలిపై ప్రయాణం ప్రారంభిస్తాడు. అయితే గజాననుడు తన అశక్తతను తండ్రికి తెలిపి, ఆ పరమేశ్వరుడ్నే ఈ గండం నుండి గట్టెక్కించమని ప్రార్థిస్తాడు. అప్పుడు పరమేశ్వరుడు "నారాయణ మంత్ర జపం మూడున్నరకోట్ల

పుణ్య నదులలో స్నానమాచరించిన ఫలితాన్నిస్తుంది" అని చెప్పి నారాయణ మంత్రాన్ని ఉపదేశిస్తాడు. గజాననుడు భక్తిప్రపత్తులతో తన తండ్రి పరమేశ్వరుడు ఉపదేశించిన నారాయణ మంత్రాన్ని పఠిస్తూ, జపిస్తూ కైలాసంలోనే సంతోషంగా పార్వతీ పరమేశ్వరుల్ని అతిభక్తి శ్రద్ధలతో పూజిస్తుంటాడు. ఈ విషయం తెలియని కుమారస్వామి ఏ నదిలో స్నానం చేయటానికి పోయినా తన అన్నగారైన గజాననుడు స్నానం ఆచరించి తిరుగుముఖం పడుతుండటం చూసి అన్న గారి బుద్ధి కుశలతకు ఆశ్చర్యపడి గజాననునికే ఆధిపత్యం ఇవ్వాలని తండ్రికి తన సుముఖతను వ్యక్తం చేస్తాడు. అలా భాద్రపద శుద్ధ చతుర్థి నాడు గజాననుడు విఘ్నాధిపతి అయ్యాడు.

చంద్రునికి శాపం

విఘ్నాధిపతి అయిన గజాననునికి సంబరంగా అందరూ కుడుములు, మొదలైన పిండి వంటలు సమర్పించడంతో విఘ్నేశ్వరుడు వాటిని భుజించి సంతుష్టుడై కొన్ని తన వాహనమైన అనింద్యునికిచ్చి, మరి కొన్నింటిని తన చేత ధరించి మందగమనంతో సూర్యాస్తమయ వేళకి కైలాసాన్ని చేరుకుని ఆది దంపతులైన తన తల్లిదండ్రులు పార్వతీ పరమేశ్వరులకి ప్రణామం చేయబోగా ఉదరం నేలకు తాకలేదు. చేతులు భూమిని అందుకోలేదు. ఇలా అవస్థపడుతున్న విఘ్నేశ్వరున్ని చూచి, తలపైనున్న చంద్రుడు బిగ్గరగా నవ్వటంతో, విఘ్నేశ్వరుడి ఉదరం పగిలి, మృతుడయ్యాడు. చంద్రుడు నవ్వటం, విఘ్నాధిపతి మృతి చెందటం చూచిన పార్వతీదేవి కడుపు శోకంతో "నీ దృష్టి తగిలి నాకుమారుడు మరణించాడు. కాబట్టి నిన్ను చూచిన వారు నీలాప నిందలు భరిస్తారు" అని శపిస్తుంది. అదివిన్న దేవతలు, మునులు, ఋషులు, శ్రీ మహావిష్ణువు, బ్రహ్మదేవుడు, నారదుడు అందరూ తమ శక్తితో వినాయకునికి తిరిగి ప్రాణం పోసి, పార్వతీ దేవిని స్తుతించి శాంతింప వలసిందిగా వేడుకున్నారు. తరువాత పార్వతి దేవి ఇచ్చిన శాపానికి విమోచనం తెలుపమని అడుగగా ఆవిడ అందరిని మన్నించి భాద్రపద శుద్ధ చవితి నాడు మాత్రమే చంద్రుడుని చూసిన వారికి మాత్రమే ఈ శాపం వర్తిస్తుంది అని తెలియజేసింది. అప్పటినుండి ముల్లోకాలలోని అందరు భాద్రపద శుద్ధ చవితినాడు చంద్రుడుని చూడకుండా ఉండసాగిరి.



శమంతకోపాఖ్యానం

ద్వాపరయుగంలో ఒక భాద్రపద శుద్ధ చతుర్థినాడు ద్వారకలో శ్రీకృష్ణుని దర్శించుకున్న నారదుడు తిరిగి ప్రయాణమవుతూ "సాయం సమయం అయింది. ఈ రోజు చంద్రుని చూడరాదు. ఇంటికి వెళ్లాలి సెలవు ఇవ్వండి" అని అనటంతో అసలు పార్వతీదేవి శాప వృత్తాంతాన్ని నారదుడి ద్వారా శ్రీకృష్ణుడు తెలుసుకుంటాడు. భాద్రపద శుద్ధ చతుర్థినాడు చంద్రుడ్ని చూడవద్దని నగరమంతా చాటిస్తాడు. చీకటి పడేవేళ క్షీరప్రియుడైన శ్రీకృష్ణుడు పాలు పితుకుతూ పాలలో చంద్రుని ప్రతిబింబాన్ని చూసి, తనకు ఎటువంటి అపనింద వస్తుందో అని భయపడుతుంటాడు.

ఇలా ఉండగా కొంతకాలానికి సూర్యవరంతో శమంతకమణిని పొందిన సత్రాజిత్తు ద్వారకలో శ్రీకృష్ణున్ని దర్శించుకుంటుండగా, కృష్ణుడు ఆ శమంతకమణిని తమకు ఇమ్మని రాజును అడుగుతాడు. కాని రోజుకు నూరు బారువులు బంగారమునిచ్చేశమంతకమణిని ఎవ్వరైనా ఇస్తారా అని, కృష్ణుని అభ్యర్థనను మన్నించడు. మరి కొంత కాలానికి సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడు ఆ శమంతకమణిని ధరించి వేటాడుతుండగా, అడవిలో ఒక సింహం ఆ మణిని మాంస ఖండంగా భావించి, ప్రసేనుడ్ని చంపి ఆ మణిని తీసుకు వెళ్తుండగా, ఒక భల్లూకం ఆ సింహాన్ని చంపి ఆ మణిని కొండ బిలంలో ఉన్న తన కుమార్తె జాంబవతికి ఆట వస్తువుగా ఇస్తుంది. ఇది ఇట్లా ఉండగా సత్రాజిత్తు శమంతకమణిని ఇవ్వలేదన్న కోపంతో తన తమ్ముడు ప్రసేనుడిని చంపింది శ్రీకృష్ణుడే అని నగరమంతా చాటిస్తాడు. ఈ నీలాపనిందకు కారణం నాటి పార్వతీదేవి శాపమేనని కృష్ణుడు గ్రహించి ఈ నీలాపనిందని పోగొట్టుకోవాలని శమంతకమణి కోసం అన్వేషణ ప్రారంభిస్తాడు. అరణ్యంలో ప్రసేనుడి మృతకళేబరం కనిపిస్తుంది. అక్కడే సింహం కాలి జాడలు, ఆ తర్వాత భల్లూకం అడుగు జాడలు కనిపిస్తాయి. ఆ అడుగుజాడల వెంట పోగా శ్రీ కృష్ణుడు జాంబవంతుని గుహను చేరుకుంటాడు. అక్కడ శమంతకమణిని చూచి తీసుకునే ప్రయత్నం చేయగా జాంబవంతుని కుమార్తె కేకలు వేస్తుంది. అది విన్న జాంబవంతుడు శ్రీకృష్ణుడి పైకి దూకి తన ముష్టిఘాతాలతో పోరాటానికి దిగుతాడు.

ఇద్దరు హోరాహోరీ పోరాడుతుంటారు. ఆ పోరాటంలో శక్తిహీనుడైన జాంబవంతుడు శ్రీ కృష్ణుని త్రేతాయుగంలో రావణసంహారం చేసిన శ్రీరామ చంద్రునిగా గుర్తించి, నాటి తన కోరిక మేరకే ఈ ద్వాపరయుగంలో

శ్రీ కృష్ణునితో తలపడాల్సి వచ్చిందని గ్రహించి, శ్రీ కృష్ణుని పలు రకాలుగా కీర్తించి తన తప్పు మన్నించమని ప్రార్థించి ఆయన కృపకు పాత్రుడవుతాడు. ఆ తరువాత శ్రీ కృష్ణుడికి తన కుమార్తె జాంబవతిని ఇచ్చి వివాహం జరిపిస్తాడు. శ్రీ కృష్ణుడు శమంతకమణిని సత్రాజిత్తుకు అప్పగించగా, సత్రాజిత్తు తాను చేసిన తప్పును తెలిసికొని శ్రీకృష్ణుడుని ప్రశంశించి, శమంతకమణితో పాటు తన కుమార్తె అయిన సత్యభామని కూడా ఇచ్చి వివాహం చేస్తాడు. వివాహానికి వచ్చిన దేవతలు, మునులు, సమర్థులైన తమకే ఈ నీలాపనిందలు తప్పలేదని శ్రీకృష్ణునికి మొరపెట్టుకోగా, బాద్రపద శుద్ధ చవితి నాడు గణపతిని యదావిధి పూజించి, ఈ శమంతక మణి కథను విని, అక్షింతలు తలమీద చల్లుకుంటే చంద్రదర్శనం అయినాకూడా నీలాపనిందలు పొందరని అభయమిస్తాడు.

ఇలా ఈ వినాయక వ్రతాన్ని శత్రు సంహారమప్పుడు ధర్మరాజు, వృత్రాసురుని హతమొనర్చేటప్పుడు ఇంద్రుడు, సీతాదేవిని వెతికేటప్పుడు శ్రీరాముడు, గంగను భువికి తెచ్చేటప్పుడు భగీరథుడు, మంధర పర్వత మథనంతో అమృతోత్పాదన సమయంలో దేవతలు చేసి సకల శుభాలను పొందారు. తలచిన కార్యాలన్ని వినాయక వ్రతం చేయటం వల్ల సిద్ధిస్తాయి కాబట్టి విఘ్నేశ్వరుడు సిద్ధివినాయకుడుగా ప్రసిద్ధి చెందాడు. ఇలా వినాయకుడిని విద్యారంభకాలంలో పూజిస్తే విద్యాలాభం కలుగుతుంది. పుత్రార్థకాముకులు ఈ వ్రతం ఆచరిస్తే పుత్రార్థాలు పొందుతారు. కన్య పూజిస్తే వివాహం జరుగుతుంది. ముత్తయిదువు పూజిస్తే నిత్యసౌభాగ్యాలు కలుగుతాయి. ఇలా భాద్రపద శుద్ధ చతుర్థి నాడు వినాయకవ్రతం జరిపితే ప్రతి ఒక్కరికి చతుర్విధ పురుషార్థాలు లభించి, సకల సంపదలతో, అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా ఆయురారోగ్యవంతులుగా ఉంటారు.

గణపతికి నమస్కరించి, చేతిలోని కొన్ని అక్షతలను ప్రతిమపై ఉంచి,
తక్కినవి తమ తలపైన వేసుకుని, తమకంటే చిన్నవారి తలపైన వేయాలి.
వండిన పిండి వంటల్ని నివేదించి కర్పూర నీరాజనం
తర్వాత సాష్టాంగ నమస్కారం చేసుకోవాలి.

లోకా స్సమస్తా సుఖినోభవంతు...

సాష్టాంగ నమస్కారం

ఉరసా శిరసా దృష్ట్యా మనసా వచసా తథా
పద్భ్యాం కరాభ్యాం కర్ణాభ్యాం ప్రణామోష్టాంగ ఉచ్యతే।
సాష్టాంగ నమస్కారం సమర్పయామి.

ఉద్వాసన మంత్రం

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవా: తాని ధర్మాణి ప్రథమాన్యాసన్
తేహనాకం మహిమానస్సచన్తే యత్ర పూర్వే సాధ్యాస్సంతిదేవా:॥
శ్రీ వరసిద్ధి వినాయక స్వామినే నమ:
యధా స్థాన ముద్వాసయామి
హరి: ఓం తత్సత్. బ్రహ్మార్పణమస్తు.

మంగళహారతులు

"జయ అని ఉన్నచోట "జయ మంగళం శుభ మంగళం" అని మంగళహారతి పలకాలి

శ్రీ శంభు తనయునకు సిద్ధిగణనాథునకు వాసిగలదేవతా వంద్యునకును।
ఆ సరసవిద్యలకు ఆదిగురువైనట్టి భూసురోత్తమ లోకపూజ్యునకు ॥జయ॥
నేరేడు మారేడు నెలవంక మామిడి దుర్వార చెంగల్వ ఉత్తరేణు।
వేరువేరుగ తెచ్చి వేడ్కతో పూజింతు పర్వమున దేవ గణపతికి నిపుడు ॥జయ॥
సుస్థిరముగ భాద్రపద శుద్ధ చవితియందు పొసగ సజ్జనులచే పూజగొల్తు।
శశి చూడరాదన్న జేకొంటి నొక వ్రతము పర్వమున దేవగణపతికి నిపుడు ॥జయ॥
పానకము వడపప్పు పనస మామిడిపండ్లు దానిమ్మ ఖర్జూర ద్రాక్షపండ్లు
తేనెతో మాగిన తియ్యమామిడిపండ్లు మాకు బుద్ధినిచ్చు గణపతికి నిపుడు ॥జయ॥
ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్ళమీదికి దండుపంపు।
కమ్మనినెయ్యియు కడుముద్దపప్పును బొజ్జవిరుగగ దినుచును పొరలుచును ॥జయ॥
వెండి పళ్ళెములోన వేయివేల ముత్యాలు కొండలుగ నీలములు కలయబోసి।
మెండుగను హారములు మెడనిండ వేసిగొని దండిగా నీకిత్తు ధవళారతి ॥జయ॥
పువ్వుల నినుగొల్తు పుష్పాల నినుగొల్తు గంధాల నినుగొల్తు కస్తూరినీ ।
ఎప్పుడూ నినుగొల్తు ఏకచిత్తమ్మున పర్వమున దేవగణపతికి నిపుడు ॥జయ॥
ఏక దంతంబును ఎల్ల గజవదనంబు బాగయిన తొండంబు వలపుకడుపు।
జోడయిన మూషికము పరకనెక్కాడుచు భవ్యుడగు దేవగణపతికినిపుడు ॥జయ॥

మంగళము మంగళము మార్తాండతేజునకు మంగళము సర్వజ్ఞ వందితునకు।
మంగళము ముల్లోక మహిత సంచారునకు మంగళము దేవగణపతికినిపుడు ॥జయ॥
సిద్ధి విఘ్నేశ్వర ప్రసిద్ధిగా పూజింతు। ఒనరంగ ఇరువదియొక్క పత్రి ।
దానిమ్మ, మరువమ్ము, దర్భ,విష్ణుక్రాంత, యుమ్మెత్త, దూర్వార, యుత్తరేణి, ॥జయ॥
కలువలు, మారేడు, గన్నేరు, జిల్లేడు, దేవకాంచన, రేగు, దేవదారు, ।
జాజి, బలురక్కసి, జిమ్మ,దాసానిపువ్వు, గరికి,మాచీపత్రి, మంచిమొలక ॥జయ॥
అగరు గంధాక్షత ధూప దీపనైవేద్య తాంబూల పుష్పోపహారములును।
భాద్రపద శుద్ధచవితిని కుడుములు నానుబాలు ఉండ్రాళ్లు పప్పు ॥జయ॥
పాయసము జున్ను తేనెయు భక్తి మీర।
కోరి పూజింతు నిన్నెపుడు కోర్కెలలర ॥జయ॥
బంగారు చెంబుతో గంగోదకము దెచ్చి సంగతిగ శిశువునకు జలకమార్చి।
మల్లెపువ్వులు దెచ్చి మురహరిని పూజింతు రంగైన నా ప్రాణలింగముకున ॥జయ॥
పట్టుచీరలు మంచి పాడిపంటలు గల్గి ఘనముగా కనకములు కరులు హరులు।
యిష్టసంపదలిచ్చియేలినస్వామికి పట్టభద్రుని దేవ గణపతికి నిపుడు ॥జయ॥
ముక్కంటి తనయుడని ముదముతో నేనును చక్కనైన వస్తుసమితి గూర్చి।
నిక్కముగమనసును నీయందే నేనిల్పి ఎక్కుడగు పూజ లాలింపజేతు ॥జయ॥
మల్లెలా మొల్లెలా మంచి సంపెంగలా చల్లనైనా గంధసారములను।
ఉల్ల మలరగ మంచి ఉత్తమపు పూజలు కొల్లలుగ నేజేతు కోరి విఘ్నేశ ॥జయ॥
దేవాదిదేవునకు దేవతారాధ్యునకు దేవేంద్రవంద్యునకు దేవునకును ।
దేవతలు మిముగొల్చి తెలిసి పూజింతురు భవ్యుడగు దేవ గణపతికి నిపుడు ॥జయ॥
చెంగల్వ, చేమంతి, చెలరేగి గన్నేరు, తామరలు, తంగేడు, తరచుగాను।
పుష్పజాతులు తెచ్చి పూజింతు నేనిపుడు బహుబుద్ధి గణపతికి బాగుగాను ॥జయ॥
మారేడు, మామిడి, మాదిఫలంబులు, ఖర్జూర, పనసలును, కదళికములు।
నేరేడు, నెలవంది టెంకాయ, తేనెయు, చాలగా నిచ్చెదరు చనువుతోడ ॥జయ॥
ఓ బొజ్జ గణపతి ఓర్పుతో రక్షించి కాచిన్నేలు మీ కరుణతోడ।
మాపాల గలవని మహిమీద నెల్లపుడు కొనియాడుచుందును కోర్కెదీర ॥జయ॥

గణేశపంచరత్నమాల

ముదాకరాత్త మోదకం సదా విముక్తిసాధకం
కళాధరావతంసకం విలాసిలోకరక్షకమ్।
అనాయకైకనాయకం వినాశితేభదైత్యకం
నతాశుభాశునాశకం నమామి తం వినాయకమ్॥

నతేతరాతి భీకరం నవోదితార్కభాస్వరం
నమత్సురారినిర్జరం నతాధికాపదుద్ధరం।
సురేశ్వరం నిధీశ్వరం గజేశ్వరం గణేశ్వరం
మహేశ్వరం తమాశ్రయే పరాత్పరం నిరన్తరమ్॥

సమస్తలోక శంకరం నిరస్తదైత్యకుంజరం
దరేతరోదరం వరం వరేభవక్త్రమక్షరమ్।
కృపాకరం క్షమాకరం ముదాకరం యశస్కరం
మనస్కరం నమస్కృతాం నమస్కరోమి భాస్వరమ్॥

అకించనార్తిమార్జనం చిరంతనోక్తి భాజనం
పురారి పూర్వనందనం సురారిగర్వ చర్వణమ్।
ప్రపంచ నాశభీషణం ధనుంజయాది భూషణం
కపోలదానవారణం భజే పురాణవారణమ్॥

నితాంత కాంత దంత కాంతి మంత కాంత కాత్మజం
అచింత్యరూపమన్త హీన మన్తరాయకృన్తనమ్।
హృదంతరే నిరన్తరం వసన్తమేవ యోగినాం
తమేకదం తమేవతం విచింతయామి సంతతమ్॥

మహాగణేశపంచరత్నమాదరేణ యోన్వహం
ప్రజల్పతి ప్రభాతకే హృదిస్మరాన్ గణేశ్వరమ్।
అరోగతామదోషతాం సుసాహితీం సుపుత్రతాం
సమాహితాయురష్టభూతిమభ్యు పైతి: సోచిరాత్॥

శ్రీ వరలక్ష్మీ వ్రత కల్పము

వినాయక ప్రార్థన

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే
(అని ముందు గణపతిని ధ్యానించి తదుపరి ఆచమనం చేయవలెను)

ఆచమనం

ఓం కేశవాయ స్వాహా (తీర్థము పుచ్చుకొనవలెను)
ఓం నారాయణాయ స్వాహా (తీర్థము పుచ్చుకొనవలెను)
ఓం మాధవాయ స్వాహా (తీర్థము పుచ్చుకొనవలెను)
ఓం గోవిందాయ నమ: (ఎడమ అరచేతి ప్రక్షాళనము)
ఓం విష్ణవే నమ: (కుడి అరచేతి ప్రక్షాళనము)
ఓం మధుసూదనాయ నమ: (బ్రొటన వ్రేలితో ఎడమనుండి కుడికి పై పెదవి తడుపుట)
ఓం త్రివిక్రమాయ నమ: (బ్రొటన వ్రేలితో ఎడమనుండి కుడికి క్రింది పెదవి తడుపుట)
ఓం వామనాయ నమ: (శిరమున జలము చల్లుకొనవలెను)
ఓం శ్రీధరాయ నమ: (శిరమున జలము చల్లుకొనవలెను)
ఓం హృషీకేశాయ నమ: (ఎడమ అరచేతిపై జలము ప్రోక్షించవలెను)
ఓం పద్మనాభాయ నమ: (రెండు పాదములపై జలము ప్రోక్షించవలెను)
ఓం దామోదరాయ నమ: (శిరముపై జలము పోక్షించవలెను)
ఓం సంకర్షణాయ నమ: (పదివ్రేళ్లు మడచి మొదళ్ళతో గడ్డం తాకవలెను)
ఓం వాసుదేవాయ నమ: (ఎడమ ముక్కును తాకవలెను)
ఓం ప్రద్యుమ్నాయ నమ: (కుడి ముక్కును తాకవలెను)
ఓం అనిరుద్ధాయ నమ: (ఎడమ కన్నును తాకవలెను)
ఓం పురుషోత్తమాయ నమ: (కుడి కన్నును తాకవలెను)
ఓం అధోక్షజాయ నమ: (ఎడమ చెవిని తాకవలెను)
ఓం నారసింహాయ నమ: (కుడి చెవిని బొటన, ఉంగరపు వ్రేళ్ళతో తాకవలెను)
ఓం అచ్యుతాయ నమ: (నాభిని బొటన, చిటికెన వ్రేళ్ళతో తాకవలెను)
ఓం జనార్ధనాయ నమ: (అరచేతిని హృదయానికి ఆనించవలెను)
ఓం ఉపేంద్రాయ నమ: (కరాగ్రముతో శిరమును తాకవలెను)
ఓం హరయే నమ: (ఎడమ భుజమును తాకవలెను)
ఓం శ్రీ కృష్ణాయ నమ: (కుడి భుజమును తాకవలెను)

భూతోచ్ఛాటనం

ఉత్తిష్ఠంతు భూత పిశాచా: ఏతే భూమి భారకా:
ఏతేషామవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే॥
(అక్షింతలు ఎడమ భుజం మీదనుండి వెనకకు వేసుకోవలి)

ప్రాణాయామము

ఓం భూ: ఓం భువ: ఓగ్ం సువ: ఓం మహ:, ఓం జన: ఓం తప: ఓగుం సత్యం ఓం తత్, సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్, ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం...

సంకల్పం

మమ ఉపాత్త సమస్తదురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ముద్దిశ్య, శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే శుభ ముహూర్తే శ్రీ మహా విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రాహ్మణ:, ద్వితీయ పరార్దే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమ పాదే, జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరో దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య... (శ్రీశైలానికి ప్రతం చేసెవారి ఊరు ఏ దిక్కులో ఉందో, ఆ దిక్కుని చెప్పాలి) ప్రదేశే, కృష్ణా గోదావరీ మధ్య ప్రదేశే స్వగృహే / వసతి గృహే (సొంత ఇల్లయితే స్వగృహే అని అద్దె ఇల్లయితే వసతి గృహే అని చెప్పాలి) సమస్త దేవతా, బ్రాహ్మణ, హరిహర గురుచరణ సన్నిధౌ, అస్మం వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన .... (సంవత్సరం పేరు చెప్పాలి) సంవత్సరే, దక్షిణాయనే, వర్షఋతౌ, శ్రావణమాసే, శుక్లపక్షే చతుర్థ్యాం.... (వారం పేరు చెప్పాలి) భృగు వాసరే శుభ నక్షత్రే శుభ యోగే శుభకరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయం శుభతిథౌ, శ్రీమాన్ ..... గోత్ర: (గోత్రం పేరు చెప్పాలి) నామధేయ:... శ్రీమత: .....గోత్రస్య, ...నామధేయోహం మమ భర్తాస ఆయుష్యాభివృద్ధ్యర్థం, అస్మాకం సహ కుటుంబానాం క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభివృద్యర్థం, ధర్మార్థ, కామమోక్ష చతుర్విద ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య ఫల ప్రాప్త్యర్థం

శ్రీ వరలక్ష్మీ దేవతా ముద్దిశ్య, శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం, వర్షే వర్షే ప్రయుక్త శ్రీ వరలక్ష్మీ దేవతా పూజాం కరిష్యే. ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యాన మావాహనాది శ్రీ వరలక్ష్మీ దేవతా వ్రత పూజాం కరిష్యే. (నీటిని కుడి మధ్య వేలితో తాకాలి).

కలశారాధన మరియు పసుపు వినాయకుని పూజ

(వినాయక వ్రత విధానంలోనుంచి

పేజీ నెం. 5-9 వరకు చదవగలరు.)

శ్రీ మహాలక్ష్మీ ప్రార్థన

శ్లో॥ లక్ష్మీం క్షీర సముద్ర రాజతనయాం శ్రీరంగ ధామేశ్వరీం,
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మంద కటాక్షలబ్ధవిభవత్ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియాం

వరలక్ష్మీ పూజా ప్రారంభం

ప్రాణ ప్రతిష్ఠ

ఓం అసునీతే పునరస్మాసు చక్షు: పున: ప్రాణమిహనోధేహి భోగమ్।
జ్యోక్పశ్యేమసూర్య ముచ్చరంతమనుమతేమృళయా నస్వస్తి॥
అమృతం వై ప్రాణా అమృతమాప:
ప్రాణానేవ యథా స్థానముపహ్వయతే॥
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: స్థిరాభవ । వరదాభవ। సుముఖాభవ।
సుప్రసన్నాభవ। మమాభిముఖో భవ। స్థిరాసనం కురు।

ధ్యానస్తుతి

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణ ప్రియేదేవి సుప్రీతాభవ సర్వదా ॥

ధ్యానం

క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే
సుస్థిరా భవ మే గేహే సురాసుర నమస్కృతే।
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: ధ్యాయామి ॥

ఆవాహనం

సర్వమంగళ మాంగళ్యే విష్ణువక్షస్థలాలయే
ఆవాహయామి దేవి త్వాం సుప్రీతాభవ సర్వదా।
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: ఆవాహయామి।

రత్న సింహాసనం

సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితే
సింహాసన మిదం దేవి స్థీయతాం సురపూజితే।
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: రత్న సింహాసనం సమర్పయామి।

అర్ఘ్యం

శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితం
అర్ఘ్యం దాస్యామితే దేవి గృహాణ సురపూజితే।
శ్రీవరలక్ష్మీ దైవతాయై నమ: అర్ఘ్యం సమర్పయామి।

పాద్యం

సువాసిత జలంరమ్యం సర్వతీర్థ సముద్భవం
పాద్యం గృహాణదేవిత్వం సర్వదేవ నమస్కృతే।
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: పాద్యం సమర్పయామి।

ఆచమనీయం

సువర్ణకలశానీతం చందనాగరు సంయుతం
గృహాణాచమనం దేవి మయాదత్తం శుభప్రదే।
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: ఆచమనీయం సమర్పయామి।

పంచామృతం

పయోదధిఘృతోపేతం శర్కరామధు సంయుతం
పంచామృతస్నానమిదం గృహాణ కమలాలయే।
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: పంచామృత స్నానం సమర్పయామి।

శుద్ధోదక స్నానం

గంగాజలం మయానీతం మయాదేవశిర: స్థితం
శుద్ధోదక స్నానమిదం గృహాణ విధుసోదరి।।
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: స్నానం సమర్పయామి।।

వస్త్రయుగ్మం

సురార్చితాం ఘ్రియుగళే దుకూలవసనప్రియే
వస్త్రయుగ్మం ప్రదస్యామి గృహాణ హరివల్లభే।।
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: వస్త్రయుగ్మం సమర్పయామి

ఆభరణం

కేయూర కంకణే దివ్యే హారనూపురమేఖలా:
విభూషణాన్య మూల్యాని గృహాణబుషిపూజితే।।
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: ఆభరణాని సమర్పయామి।।

ఉపవీతం

తప్తహేమకృతం సూత్రం మూక్తాధామ విభూషితం
ఉపవీతమిదం దేవి గృహాణ త్వం శుభప్రదే।।
ఓం వరలక్ష్మీ దేవతాయై నమ: ఉపవీతం సమర్పయామి

గంధం

కర్పూరాగరుకస్తూరీ రోచనాది భిరన్వితం
గంధ దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతి గృహ్యతాం।।
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: గంధం సమర్పయామి।।

అక్షతాన్

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాంస్తండులాన్ శుభాన్
హరిద్రాకుంకుమోపేతాన్ గృహ్యేతామబ్ధిపుత్రికే।।
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: అక్షతాన్ సమర్పయామి।।

పుష్పపూజ

మల్లికాజాజికుసుమైశ్చంపకైర్వకుళైస్తథా
శతపత్రైశ్చ కల్హారై: పూజయామి హరిప్రియే।।
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: పుష్పాణి సమర్పయామి।।

అథాంగ పూజ

ఓం చంచలాయై నమ:	పాదౌ పూజయామి
ఓం చపలాయై నమ:	జానునీ పూజయామి
ఓం పీతాంబరధరాయై నమ:	ఊరు పూజయామి
ఓం కమలవాసిన్యై నమ:	కటిం పూజయామి
ఓం పద్మాలయాయై నమ:	నాభిం పూజయామి
ఓం మదనమాత్రే నమ:	స్తనౌ పూజయామి
ఓం లలితాయై నమ:	భుజద్వయం పూజయామి
ఓం కంబుకంఠ్యై నమ:	కంఠం పూజయామి
ఓం సుముఖాయై నమ:	ముఖం పూజయామి
ఓం శ్రియై నమ:	ఓష్ఠౌ పూజయామి
ఓం సునాసికాయై నమ:	నాసికాం పూజయామి
ఓం సునేత్రాయై నమ:	నేత్రే పూజయామి
ఓం రమాయై నమ:	కర్ణౌ పూజయామి
ఓం కమలాయై నమ:	శిర: పూజయామి
ఓం వరలక్ష్మై నమ:	సర్వాణ్యాంగాని పూజయామి

ఓం లక్ష్మీ అష్టోత్తర శతనామావళి

ఓం ప్రకృత్యై నమ:
ఓం వికృత్యై నమ:
ఓం విద్యాయై నమ:
ఓం సర్వభూత హిత ప్రదాయై నమ:
ఓం శ్రద్ధాయై నమ:
ఓం విభూత్యై నమ:
ఓం సురభ్యై నమ:
ఓం పరమాత్మికాయై నమ:
ఓం వాచే నమ:
ఓం పద్మాలయాయై నమ:
ఓం పద్మాయై నమ:
ఓం శుచయే నమ:
ఓం స్వాహాయై నమ:
ఓం స్వధాయై నమ:
ఓం సుధాయై నమ:
ఓం ధన్యాయై నమ:
ఓం హిరణ్మయ్యై నమ:
ఓం లక్ష్మై నమ:
ఓం నిత్య పుష్యాయై నమ:
ఓం విభావర్యై నమ:
ఓం అదిత్యై నమ:
ఓం దిత్యై నమ:
ఓం దీప్తాయై నమ:
ఓం వసుధాయై నమ:
ఓం వసుధారిణ్యై నమ:
ఓం కమలాయై నమ:
ఓం కాన్తాయై నమ:
ఓం క్షమాయై నమ:
ఓం క్షీరోద సంభవాయై నమ:
ఓం అనుగ్రహ పరాయై నమ:
ఓం బుద్ధయే నమ:
ఓం అనఘాయై నమ:
ఓం హరివల్లభాయై నమ:

ఓం అశోకాయై నమ:
ఓం అమృ తాయై నమ:
ఓం దీప్తాయై నమ:
ఓం లోకశోక వినాశిన్యై నమ:
ఓం ధర్మనిలయాయై నమ:
ఓం కరుణాయై నమ:
ఓం లోకమాత్రే నమ:
ఓం పద్మప్రియాయై నమ:
ఓం పద్మ హస్తాయై నమ:
ఓం పద్మాక్ష్యై నమ:
ఓం పద్మసుందర్యై నమ:
ఓం పద్మోద్భవాయై నమ:
ఓం పద్మముఖ్యై నమ:
ఓం పద్మనాభ ప్రియాయై నమ:
ఓం రమాయై నమ:
ఓం పద్మమాలాధరాయై నమ:
ఓం దేవ్యై నమ:
ఓం పద్మిన్యై నమ:
ఓం పద్మగంధిన్యై నమ:
ఓం సుప్రసన్నాయై నమ:
ఓం ప్రసాదాభిముఖ్యై నమ:
ఓం ప్రభాయై నమ:
ఓం చంద్రవదనాయై నమ:
ఓం చంద్రాయై నమ:
ఓం చంద్ర సహో దర్యై నమ:
ఓం చతుర్భుజాయై నమ:
ఓం చంద్రరూపాయై నమ:
ఓం ఇందిరాయై నమ:
ఓం ఇందుశీతలాయై నమ:
ఓం ఆహ్లోద జనన్యై నమ:
ఓం పుష్టి నమ:
ఓం శివాయై నమ:
ఓం శివకర్యై నమ:
ఓం సత్యై నమ:
ఓం విమలాయై నమ:
ఓం విశ్వజనన్యై నమ:
ఓం తుష్టయే నమ:
ఓం దారిద్ర్యనాశిన్యై నమ:
ఓం ప్రీతి పుష్కరిణ్యై నమ:
ఓం శాంతాయై నమ:
ఓం శుక్లమాల్యాంబరాయై నమ:
ఓం శ్రియై నమ:
ఓం భాస్కర్యై నమ:
ఓం బిల్వనిలయాయై నమ:
ఓం వరారోహాయై నమ:
ఓం యశస్విన్యై నమ:
ఓం వసుంధరాయై నమ:
ఓం ఉదారాంగాయై నమ:
ఓం హరిణ్యై నమ:
ఓం హేమ మాలిన్యై నమ:
ఓం ధనధాన్యకర్యై నమ:
ఓం సిద్ధయే నమ:
ఓం స్త్రైణ సౌమ్యాయై నమ:
ఓం శుభప్రదాయై నమ:
ఓం నృపవేశ్మ గతానందాయై నమ:
ఓం వరలక్ష్మై నమ:
ఓం వసుప్రదాయై నమ:
ఓం శుభాయై నమ:
ఓం హిరణ్య ప్రాకారాయై నమ:
ఓం సముద్ర తనయాయై నమ:
ఓం జయాయై నమ:
ఓం మంగళాయై నమ:
ఓం దేవ్యై నమ:
ఓం విష్ణు వక్ష:స్థల స్థితాయై నమ:
ఓం విష్ణుపత్న్యై నమ:
ఓం ప్రసన్నాక్ష్యై నమ:
ఓం నారాయణ సమాశ్రితాయై నమ:
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమ:
ఓం దేవ్యై నమ:
ఓం సర్వోపద్రవారిణ్యై నమ:
ఓం నవదుర్గాయై నమ:
ఓం మహాకాళ్యై నమ:
ఓం బ్రహ్మవిష్ణు శివాత్మికాయై నమ:
ఓం త్రికాలజ్ఞాన సంపన్నాయై నమ:
ఓం భువనేశ్వర్యై నమ:
ఓం శ్రీ దేవ్యై నమ:

శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి
ఇతి శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి: సమాప్త:

ధూపం

దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరం
ధూపం దాస్యామిదేవేశి వరలక్ష్మి గృహాణతం॥
శ్రీవరలక్ష్మీ దేవ్యైనమ: ధూపం సమర్పయామి.

దీపం

ఘృతాక్తవర్తి సంయుక్త మంధకార వినాశకం।
దీపం దాస్యామితే దేవిగృహాణముదితాభవ ॥
శ్రీవరలక్ష్మీ దేవ్యైనమ: దీపం దర్శయామి.

నైవేద్యం

నైవేద్యం షడ్రసోపేతం దధి మధ్వాజ్య సంయుతం
నానాభక్ష్యఫలోపేతం గృహాణ హరివల్లభే॥
శ్రీవరలక్ష్మీ దేవ్యైనమ: నైవేద్యం సమర్పయామి.

పానీయం

ఘనసారసుగంధేన మిశ్రితం పుష్పావాసితం
పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరం
శ్రీవరలక్ష్మీ దేవ్యైనమ: పానీయం సమర్పయామి.

తాంబూలం

పూగీఫలసమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూర చూర్ణసంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం॥
శ్రీవరలక్ష్మీ దేవ్యైనమ: తాంబూలం సమర్పయామి.

మంత్రపుష్పం

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణప్రియే దేవి సుప్రీతాభవ సర్వదా॥
ఓం వరలక్ష్మీ దేవతాయై నమ: మంత్రపుష్పం సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారాన్

యానికానిచ పాపాని జన్మాంతరకృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణం పదే పదే
పాపోహం పాప కర్మాహం పాపాత్మ పాపసంభవహ:
త్రాహిమాం కృపయాదేవి శరణాగతవత్సల.
అన్యధా శరణం నాస్తి, త్వమేమ శరణం మమ,
తస్మాత్ కారుణ్య భావేన రక్షరక్ష హరిప్రియా
నమస్తే లోకజననీ నమస్తే విష్ణువల్లభే
పాహిమాం భక్త వరదే వరలక్ష్మి నమో నమ:
శ్రీవరలక్ష్మీ దేవతాయై నమ: ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

అథ తోరగ్రంథి పూజ

కమలాయై నమ:	ప్రథమగ్రంధిం	పూజయామి
రమాయై నమ:	ద్వితీయగ్రంధిం	పూజయామి
లోకమాత్రే నమ:	తృతీయగ్రంధిం	పూజయామి
విశ్వజనన్యై నమ:	చతుర్థగ్రంధిం	పూజయామి
మహాలక్ష్మై నమ:	పంచమగ్రంధిం	పూజయామి
క్షీరాబ్ధి తనయాయై నమ:	షష్ఠమగ్రంధిం	పూజయామి
విశ్వసాక్షిణ్యై నమ:	సప్తమగ్రంధిం	పూజయామి
చంద్రసోదర్యై నమ:	అష్టమగ్రంధిం	పూజయామి
హరివల్లభాయై నమ:	నవమగ్రంధిం	పూజయామి

తోరబంధన మంత్రం

ఈ మంత్రము చదువుతూ తోరము కట్టుకోవలెను
బధ్నామిదక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం
పుత్రాపౌత్రాభివృ ద్ధించ సుసౌఖ్యం దేహిమే రమే॥

రాజోపచారాలు

ఛత్రం ధారయామి, చామరం వీజయామి, నృత్యం దర్శయామి, గీతం శ్రావయామి, దర్పణం దర్శయామి, ఆందోళికం నారోహయామి, అశ్వా నారోహయామి, గజా నారోహయామి, రథా నారోహయామి.

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: సమస్త రాజోపచార, భక్తోపచార, శక్త్యోపచార, మంత్రోపచార పూజాం సమర్పయామి.

యస్మస్మృత్యాచనామోక్త్యా తప: పూజాక్రియాదిషు, న్యూనం సంపూర్ణతాంయాతి సద్యోవందే హరిప్రియ. మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం హరిప్రియ యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తధస్తుతే.

అనాయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయాచ, భగవతి సర్మాత్మిక:, శ్రీ వరలక్ష్మీ దేవతా సుప్రీతా సుప్రస్సన్నా వరదా భవతు.

అపరాధ క్షమార్పణ

అపరాధ సహస్రాణి క్రియంతే–అహర్నిశం మయా దాసోయమితి మాంమత్వా క్షమస్వ శ్రీ వరలక్ష్మీ,

ఆవాహనం నజానామి నజానామి విసర్జనం,

పూజా విధిం నజానామి క్షమస్వ శ్రీ వరలక్ష్మీ.

సర్వాపరాధాన్ క్షమ శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి. (పూజచేసిన పూవులు అక్షతలు శిరస్సున ధరించాలి).

శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రసాదేన సర్వ కార్యేషు సర్వదా దిగ్విజయమస్తు.

వాయనదానవిధి

ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తిత:
దాతవ్యం ద్వాదశాపూపం వాయనం హి ద్విజాయతే।।

వాయనదానమంత్ర

ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరాయై దదాతిచ
ఇందిరా తారకోబాభ్యాం ఇందిరాయై నమోనమ:

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుధ్యాత్మనా వా ప్రకృతే: స్వభావాత్.
కరోమి యద్యత్ సకలం పరస్మై నారాయణాయేతి సమర్పయామి...

సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు అని పళ్ళెంలో అక్షతలు, నీళ్ళు వదిలి పెట్టవలెను.

ఇతి పూజా విధానం సంపూర్ణమ్।।

వరలక్ష్మీ వ్రతకథా ప్రారంభం

శౌనకాది మహామునులతో సూతపౌరాణికుడు "మునివర్యులారా! స్త్రీలకు సౌభాగ్య ప్రసాదము కలుగజేసే వ్రతరాజమును కైలాసంలో శివుడు పార్వతీమాతకు చెప్పిన దానిని మీకు చెప్పెద వినుడు" అని ప్రారంభించాడు.

స్త్రీలకు సౌభాగ్య సంపద కలుగచేసే వరలక్ష్మీ వ్రతం కలదు. ఈ వ్రతం శ్రావణ శుక్లపక్ష పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం రోజున చేయాలి అని శివుడు పార్వతికి చెప్పాడు.

ఓ పార్వతీ! వరలక్ష్మీ పూజావిధానం చెబుతున్నాను వినుము. మగధదేశంలో కుండినంబను పట్టణమందు చారుమతి అనే బ్రాహ్మణ స్త్రీ కలదు. ఆమె భర్తనే దైవముగా భావించి ప్రతిరోజు ప్రాత:కాలముననే మేల్కొని స్నానాదులు ముగించుకొని తన పతిని పుష్పంబులతో పూజించి అనంతరం అత్తమామలను సేవిస్తూ, ఇరుగు పొరుగు వారితో సఖ్యతగా జీవనము సాగిస్తోంది.

చారుమతికి ఓరోజున స్వప్నమున వరలక్ష్మీదేవి కనిపించి "నేనే వరలక్ష్మీ దేవిని, నీ భక్తి ప్రభావమువల్ల ప్రసన్నమై ప్రత్యక్షమైనాను. శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం రోజున ఎవరైతే భక్తిశ్రద్ధలతో నన్ను సేవిస్తారో వారి కోరికలు నెరవేర్చగలను" అని చెప్పగానే, చారుమతీదేవి భక్తిభావముతో వరలక్ష్మీ దేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి,

శ్లో॥ నమస్తే సర్వలోకానాం జనన్యే పుణ్యమూర్తయే
శరణ్యే త్రిజగద్వంద్యే విష్ణు వక్షస్థలాలయే

అని అనేక విధంబుల స్తోత్రము చేసి, "ఓ జగన్మాత! నీ దయ వలన జనులు ధన్యులై విద్వాంసులుగా సకలసంపద కలవారవుతారు. నేను జన్మాంతరములలో చేసిన పుణ్యఫల ప్రాప్తిచే, మీ పాదదర్శన భాగ్యము కలిగినది.

నా జన్మ ధన్యమైంద”ని స్వప్నములో చారుమతి, దేవికి నమస్కరించింది. చారుమతి ఉపచారములకు వరలక్ష్మీదేవి సంతృప్తిచెంది అనేక వరములు ఇచ్చి అంతర్ధానమయ్యింది.

చారుమతిదేవి నిద్రనుండి లేవగానే ఇంటిచుట్టు చూసి వరలక్ష్మీ ప్రత్యక్ష సంఘటన స్వప్నముగా గ్రహించి అత్తమామలతోను, ఇరుగుపొరుగు వారితో చెప్పింది. శ్రావణమాసం రాగానే వరలక్ష్మీ వ్రతం అవశ్యముగా చేయమని చెప్పిందన్న చారుమతిదేవి, స్వప్న వృత్తాంతము విన్న స్త్రీలు శ్రావణమాసము ఎప్పుడు వస్తుందాయని ఎదురుచూశారు. వీరి భాగ్యోదయంబు వలన శ్రావణపూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం వచ్చింది. ఆ రోజునే వరలక్ష్మీ దేవి చెప్పిన రోజుగా గుర్తుంచుకొని చారుమతి ప్రాత:కాలముననే లేచి స్నానాదులు గావించుకొని, నూతన వస్త్రంబులు కట్టుకొని, ఆసనము వేసి, బియ్యంపోసి, కలశమునేర్పరచి దానియందు వరలక్ష్మీ దేవిని ఆవాహనం చేసింది.

సాయంకాలమున చారుమతీదేవి తోటి స్త్రీలతో భక్తిశ్రద్ధలతో “పద్మాసనే పద్మకరే సర్వలోకైకపూజితే నారాయణ ప్రియే దేవి సుప్రీతా భవసర్వదా” అని ధ్యాన, ఆవాహనాది షోడశోపచార పూజలు చేసి తొమ్మిది సూత్రములు గల తోరములు కట్టుకొని, నానా విధ భక్ష్యభోజ్యంబులను వరలక్ష్మీదేవికి నివేదనములు చేసి ప్రదక్షిణము చేశారు.

ఇట్లాగ మొదటి ప్రదక్షిణములు చేయగా ఆ స్త్రీలందరికీ కాళ్లయందు ఘల్లుఘల్లుమనే శబ్దము కలిగింది. ఆ శబ్దము ఎలా వచ్చిందో అని కాళ్లను చూడగా గజ్జెలు మొదలగు ఆభరణములు కనిపించగా ఇది వరలక్ష్మీదేవి కటాక్షభాగ్యమేనని చారుమతీదేవి, స్త్రీలు పరమానందముతో రెండవ ప్రదక్షిణ చేయగా హస్తములందు కన్నుల మిరుమిట్లుగొలిపే కాంతులతో నవరత్న ఖచితమైన కంకణములు మొదలగు ఆభరణములతోను, మూడవసారి ప్రదక్షిణతో సర్వభూషణాలంకార భూషితులయ్యారు. చారుమతి ఇల్లు స్వర్ణమయమయి రథ, గజ, తురగ

వాహనములలో సౌభాగ్యముతో నిండిపోయింది. అంతనావ్రత ప్రభావముచే స్త్రీలను గృహములకు తీసుకొనిపోవుటకు వారి ఇంటి నుండి గుఱ్ఱములు, ఏనుగులు, రథములు, బండ్లు వరలక్ష్మీదేవిని పూజించిన ప్రాంతానికి వచ్చి నిలిచివున్నాయి.

చారుమతి మొదలుగా స్త్రీలందరు కల్పోక్త ప్రకారముగా పూజ చేయించిన బ్రాహ్మణోత్తముని గంధ, పుష్పాక్షతలచే పూజించి, వారికి పన్నెండు భక్ష్యములు వాయనదానం ఇచ్చి దక్షిణ తాంబూలములు ఇచ్చి నమస్కారములు చేసి, బ్రాహ్మణోత్తమునిచే ఆశీర్వాదము పొంది, వరలక్ష్మీదేవికి నివేదనము చేసిన భక్ష్యభోజ్యాదులను బంధువులతో భుజించి వాహనములపై ఇండ్లకు వెళ్లారు. ఆ రోజు నుండి చారుమతి మొదలగు స్త్రీలు ప్రతి సంవత్సరం వరలక్ష్మీదేవిని పూజిస్తూ ధన, కనక, వస్తు వాహనాలతో సుఖముగా ఉన్నారు. కనుక ఉత్తమమైన ఈ వ్రతం చేసిన వారికి సర్వసంపదలు కలుగుతాయి. ఈ వ్రతము అందరును చేయవచ్చు.

ఈ కథను విన్నవారికి, చదువువారికి వరలక్ష్మీదేవి అనుగ్రహప్రాప్తి కలిగి, సకల కార్యములు సిద్ధించును. వరలక్ష్మీ వ్రతకథ సంపూర్ణము.

సర్వేజనా సుఖినోభవంతు...

శ్రీ మహాలక్ష్మీ అష్టకము

1. నమస్తేస్తుమహామాయే శ్రీ పీఠేసురపూజితే – శంఖ చక్ర గదాహస్తే మహాలక్ష్మీ నమోస్తుతే
2. నమస్తే గరుడారూఢే కోలాసుర భయంకరి – సర్వపాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే
3. సర్వజ్ఞే సర్వ వరదే సర్వ దుష్ట భయంకరి – సర్వదు:ఖహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే
4. సిద్ధి బుద్ధి ప్రదే దేవీ భుక్తిముక్తి ప్రదాయిని – మంత్రమూర్తే సదాదేవి మహాలక్ష్మీ నమోస్తుతే
5. ఆద్యంతరహితేదేవి ఆదిశక్తి మహేశ్వరి – యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మీ నమోస్తుతే
6. స్థూలసూక్ష్మే మహారౌద్రే మహాశక్తే మహోదరే – మహాపాపహరే దేవి మహాలక్ష్మీ నమోస్తుతే
7. పద్మాసనస్థితే దేవి పరబ్రహ్మస్వరూపిణి – పరమేష్టిజగన్మాత మహాలక్ష్మీ నమోస్తుతే
8. శ్వేతాంబరధరే దేవీ నానాలంకార భూషితే – జగస్థితేజగన్మాత మహాలక్ష్మీ నమోస్తుతే
9. మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం య: పఠే భక్తిమాన్నర: –సర్వసిద్ధి మావాప్నోతి రాజ్యం ప్రాప్నోతి సర్వదా
10. ఏక కాలేపఠేనిత్యం మహాపాపవినాశనమ్ – ద్వికాలం య: పఠేనిత్యం ధనధాన్యసమన్విత:
11. త్రికాలం య: పఠేన్నిత్యం మహాశత్రు వినాశనం– మహాలక్ష్మీ భవేనిత్యం ప్రసన్నావరదా శుభా.

ఇతి శంకరాచార్య విరచిత శ్రీ మహాలక్ష్మ్యష్టకమ్ సంపూర్ణమ్

శ్రీ అష్టలక్ష్మీ స్తోత్రమ్

ఆదిలక్ష్మీ స్తోత్రమ్

సుమనసవందిత సుందరిమాధవి చంద్రసహోదరి హేమమయే
మునిగణవందిత మోక్షప్రదాయిని మంజులభాషిణి వేదనుతే
పంకజవాసిని దేవ సుపూజిత సద్గుణవర్షిణి శాంతియుతే।
జయ జయ హే మధుసూదన కామిని ఆదిలక్ష్మీ సదాపాలయమామ్॥

ధాన్యలక్ష్మీ స్తోత్రమ్

అయికలి కల్మషనాశని కామిని వైదిక రూపిణి వేదమయే।
క్షీరసముద్భవ మంగళ రూపిణి! మంత్రనివాసిని మంత్రనుతే
మంగళదాయిని అంబుజవాసిని దేవగణాశ్రిత పాదయుతే
జయ జయ హే మధుసూదన కామిని ధాన్యలక్ష్మీ సదాపాలయమామ్॥

ధైర్యలక్ష్మీ స్తోత్రమ్

జయవర వర్షిణి వైష్ణవి భార్గవి మంత్రస్వరూపిణి మంత్రమయే।
సురగణపూజిత శీఘ్రఫలప్రద జ్ఞానవికాసిని శాస్త్రనుతే।
భవభయ హారిణి పాపవిమోచని సాధుజనాశ్రిత పాదయుతే
జయ జయ హే మధుసూదన కామిని ధైర్యలక్ష్మీ రూపేణ పాలయమామ్॥

గజలక్ష్మీ స్తోత్రమ్

జయజయ దుర్గతి నాశిని కామిని సర్వఫలప్రదశాస్త్రమయే
రథగజతురగపదాతి సమావృత పరిజనమండిత లోకనుతే
హరిహరబ్రహ్మసుపూజిత సేవిత తాపనివారణపాదయుతే
జయ జయ హే మధుసూదన కామిని గజలక్ష్మీ రూపేణ పాలయమామ్॥

సంతానలక్ష్మీ స్తోత్రమ్

అయిఖగ వాహిని మోహిని చక్రిణి రాగవివర్ధిని జ్ఞానమయే
గుణగణవారిధి లోకహితైషిణి సప్తస్వరభూషిత గాననుతే ।
సకల సురాసురదేవమునీశ్వర మానవవందిత పాదయుతే
జయ జయ హే మధుసూదన కామిని సంతానలక్ష్మీ సదాపాలయమామ్॥

విజయలక్ష్మీ స్తోత్రమ్

జయకమలాసిని సద్గతిదాయిని జ్ఞానవికాసిని గానమయే
అనుదిన మర్చిత కుంకుమధూసర భూషిత వాసిత వాద్యనుతే।
కనకధారాస్తుతి వైభవవందిత శంకరదేశిక మాన్యపదే
జయ జయ హే మధుసూదన కామిని విజయలక్ష్మీ సదాపాలయమామ్॥

విద్యాలక్ష్మీ స్తోత్రమ్

ప్రణతసురేశ్వరి భారతి భార్గవి శోకవినాశిని రత్నమయే
మణిమయభూషిత కర్ణవిభూషణ కాంతిసమావృతహాస్యముఖే।
నవనిధిదాయిని కలిమలహారిణి కామితఫలప్రద హస్తయుతే
జయ జయ హే మధుసూదన కామిని విద్యాలక్ష్మీ సదాపాలయమామ్॥

ధనలక్ష్మీ స్తోత్రమ్

ధిమి ధిమి ధింధిమి ధింధిమి ధింధిమి దుందుభినాద సుపూర్ణమయే
ఘుమ ఘుమ ఘుంఘుమ ఘుంఘుమ ఘుంఘుమ శంఖనినాద సువాద్యనుతే
వేదపురాణేతిహాస సుపూజిత వైదిక మార్గప్రదర్శయుతే
జయ జయ హే మధుసూదన కామిని ధనలక్ష్మీ రూపేణ పాలయమామ్॥

శ్రావణ శుక్రవారపు పాట

కోమలాంగులారా! కూరిమితో వినరమ్మ, నేను పాడు శ్రావణ శుక్రవారపు పాట
విన్నవారినెల్ల ఉద్ధరించెడి పాట, విన్నదే తడవుగా దయచూపు దేవత
పల్లవాంగులకెల్ల శుభములిచ్చెడి పాట

జయము జయమునీకు ఓ తల్లి వరలక్ష్మీ! శుక్రవారపు లక్ష్మీ!!

సకాలలోకాలకు జయములిచ్చెడు తల్లి – మము చల్లగాబ్రోవు మోయమ్మ
నిన్ను కొలెచెడి పాటనే పాడుచుండ – నినుచున్న కోమలాంగులనెల్ల వర్ధిల్లచేయు

జయము జయమునీకు ఓ తల్లి వరలక్ష్మీ! శుక్రవారపు లక్ష్మీ!!

కరుణించవే నన్ను కోమలాంగి నిన్ను కొల్చెదను నేను అనుచు ప్రార్థించిన చారుమతి కలలోన కనిపించి తల్లి తాను వచ్చితి వరములిచ్చెదననగా తల్లి నీవెవరో వివరముగా చెప్పవే ఓ కోమాలాంగి నిన్నెట్లు కొలవాలని వివరమ్ము చెప్పమనగా శ్రావణ మాసాన కొలిచిరో నన్ను శుక్లపక్ష శుక్రవారము నాడు మునిమాపు వేళలో నను నిల్పి ఓయమ్మ! వినుము భక్తితోపూజించి నన్ను నమ్ముకున్న నీకు వరములిచ్చెద ముదమొప్ప నీకు అని అమ్మ చారుమతికి తెల్ప

జయము జయమునీకు ఓ తల్లి వరలక్ష్మీ! శుక్రవారపు లక్ష్మీ!!

అని పలికి చారుమతి నయమొప్పు వరలక్ష్మీని భక్తితో పూజించె నీవు పుట్టమట్టి తెచ్చి మండిగలందుంచి నవధాన్యములు పోసి పంచద్రవ్యములను సంప్రోక్షించి కుడుములు పాయసముల నైవేద్యముల నిండు భక్తితో పూజించె చారుమతి

జయము జయమునీకు ఓ తల్లి వరలక్ష్మీ! శుక్రవారపు లక్ష్మీ!!

జయములిచ్చి నన్ను బ్రోవు మము తొమ్మిది పోగుల తోర మొప్పగ దార్చి బ్రాహ్మణులను పిలిచి దక్షిణ తాంబూలములు ఇచ్చి గంధ పుష్పాక్షతలు చల్లుకొని సాష్టాంగపడి దేవిని స్తుతించి జయము జయము శుభమంగళమని హారతులు ఇచ్చి నన్ను కాపాడమని తాను మ్రొక్కు కొనియే

జయము జయమునీకు ఓ తల్లి వరలక్ష్మీ! శుక్రవారపు లక్ష్మీ!!

HINDU SEVA SAMITHI
EDUCATIONAL SOCIETY

Reg. No.: 1433/2006

కార్యాలయం – ప్లాట్ నెం. 295, శ్రీ నిలయం,
హుడా కాలనీ, చందానగర్, హైదరాబాద్ – 500050.

పాఠక మహాశయులారా!

మేముకొనసాగించుచున్న పరమపవిత్ర మహత్తర **లక్ష ఆధ్యాత్మిక పుస్తకాల ప్రచురణ** కార్యంలో తాము సహకరించడమే కాకుండా తమ బంధుమిత్ర పరివారంతో అనుచర సహచర వర్గంలో భక్తి, ఆసక్తి కలవారిని కూడ ప్రోత్సహించ వలసినదిగా విజ్ఞప్తి.

ఈ దైవ కార్యం తరువాత **ఒక కోటి హనుమాన్ చాలీస పుస్తకాలు ప్రచురించి హిందువులకు ఉచితంగా పంచాలని** ఆ రామభక్త ఆంజనేయుని ఆశీర్వాదంతో **హిందూ సేవా సమితి ఎడ్యుకేషనల్ సొసైటీ** సంకల్పించింది. ఈ ధర్మ కార్యానికి **మీ అందరి సహాయ సహకారాలు ఆశిస్తున్నాము, మీ దీవెనలే మా బలం.**

Scan here to pay

HINDU SEVA SAMITHI EDUCATIONAL SOCIETY

దామోజీపురపు వేంకట రాధాకృష్ణ
వ్యవస్థాపక అధ్యక్షులు
సెల్ – 9985022236

Sree
Divya Dhanmayee Developers

Ph : +91 99850 22236 | E-mail: radhakrisha1969@gmail.com
www.dhanmayee.com

BHARAT
SEVA SAHAKARA FORUM

Reg. No 4/2021

Sai Srinivasa Hills, Plot No 119&120, Mathuguda, Hyderabad, Telangana 500068.

To serve farmers and uniformed forces is our main motto.

BSSF is for common people and it stands for their rights.

BSSF is one pit stop for any problem in the society.

Ph :040-35853750 www.bssfglobal.org